# కర్నూలు | నంద్యాల వార్త

19 ఆగస్టు , 2023 శనివారం పేజీలు 4


## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి...

**: జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**

**కర్నూలు, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ఉద్యోగుల సమస్యలకు సంబంధించి వచ్చిన ప్రతి ఒక్క అర్జీని సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఉద్యోగుల స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఉద్యోగుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీల తరహాలోనే ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. స్పందన లో వచ్చిన ప్రతి అర్జీని రిజిస్టర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ఆన్లైన్ లో నమోదు చేసే అవకాశం లేనందున వారి అర్జీలను రిజిస్టర్ లో నమోదు చేసి పంపాలని డి ఆర్వో ను ఆదేశించారు.... వచ్చిన అర్జీలకు సంబంధించి ఒక గ్రీవెన్స్ రిజిస్టర్ నిర్వహిస్తూ, ఏ శాఖకు ఎన్ని గ్రీవెన్స్ లు పంపించడం జరిగిందన్న విషయాలను కూడా అందులో నమోదు చేయడం జరుగుతుందన్నారు. అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, పరిష్కారానికి వీలులేని అర్జీలకు ఏ కారణంతో పరిష్కరించలేకపోయామో తెలుపుతూ ఎండార్స్మెంటును అర్జీదారునికి కచ్చితంగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక వేళ అర్జీలను జిల్లా స్థాయిలో కాకుండా ఆ పై అధికారులు పరిష్కరించాల్సి ఉంటే వాటిని పై అధికారులకు ఫార్వర్డ్ చేయాలని సూచించారు.. అలాకాకుండా నా పరిధిలో లేదు, పై అధికారులను కలవండి అని చెప్పకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.. ఆయా శాఖలో ఉన్న అడ్మినిస్ట్రేషన్ సెక్షన్ లో ఉన్న అడ్మినిస్ట్రేటివ్ అధికారులు ఉద్యోగుల హక్కులకు భంగం వాటిల్లకుండా న్యాయం చేయాలని కలెక్టర్ సూచించారు.



మీ వాళ్ళకు మీరు చేయలేనప్పుడు ఇక ప్రజలకు ఏం చేయగలమని కలెక్టర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఉద్యోగుల స్పందనలో ఎక్కువగా రెవెన్యూ, వైద్యం, విద్య, సాంఘిక సంక్షేమ శాఖల నుండి ఉద్యోగులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.వి.నాగేశ్వరరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలకే అధిక ప్రాధాన్యత..!

**- జాయింట్ కలెక్టర్ బాధ్యతల స్వీకరణ**

**నంద్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త:** జిల్లాకు నూతన జాయింట్ కలెక్టర్‌గా తాటిమాకుల రాహుల్‌కుమార్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రజాసమస్యలే పరిష్కార దిశగా అధిక ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. గతంలో వివిధ జిల్లాల్లో పనిచేసిన తాటిమాకుల రాహుల్‌కుమార్‌రెడ్డి టెక్కలి సబ్‌కలెక్టర్‌గా పనిచేస్తూ నంద్యాల జిల్లాకు వచ్చారు. టెక్కలిలో స్పందన కార్యక్రమలో వినూత్నంగా నిర్వహించి ప్రతి మండలంలో స్పందన కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు. కడప జిల్లా పెండ్లిమర్రి మండలం నివాసి అయిన రాహుల్‌రెడ్డి చిన్నతనం నుండి కష్టపడి చదివారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఇతనికి మంచి పట్టు ఉండడం విశేషం. జిల్లా ఏర్పడిన తర్వాత నారపరెడ్డి మౌర్య మొదటిగా జేసీగా వచ్చారు. అనంతరం నిశాంతి బాధ్యతలు చేపట్టారు. మూడోవ్యక్తిగా రాహుల్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకేను అందించారు. కార్యక్రమంలో డీఆర్ఓ పుల్లయ్య, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



# నల్లకొండను.. నమిలేసారు..!

## నల్లధనం నింపుకున్నారు..

వైజాగ్‌లో ఋషికొండ రచ్చ మరవకముందే..రెండో ముంబాయిగా పేరుగాంచిన ఆదోని ఎందులోనూ తక్కువ కాదంటూ,తెలుసుగా సెకెండ్ బొంబాయి ఇలాంటి వాటికి పెట్టింది పేరు..తగ్గేదేలే..కాకలు తీరిన.. కండలుపెరిగిన..మాకు కొండను నమిలేయగల సత్తా మాలోనూ ఉంది..కొండలను కొల్లగొట్టేవారి కన్ను నల్లకొండ స్వామిపై పడింది. ఇంకేముంది రాత్రికి రాత్రి కొండకు గుండు కొట్టేశారు.. నల్లధనం నింపుకున్నారు. అభివృద్ధిపై చిత్తశుద్ధి లేక ఆదోని ఆమడ దూరంలో నత్తనడకన నడుస్తూ ఉన్నా,ఇల్లీగల్ దందాలలో,వంకలు పొలాల్లో ఇసుక తవ్వకాల్లో,అక్రమ గరుసు మట్టి తవ్వకాల్లో మాత్రం వైజాగ్ ఋషికొండకు ఏమాత్రం తీసిపోదని నల్లకొండను చూస్తే ఇట్టే అర్ధమవుతుందని నియోజకవర్గంలో కోడైకూస్తుంది. *వివరాల్లోకి వెళితే..*







**ఆదోని,ఆగస్టు 18,ప్రభాతవార్త** ఆదోని నియోజకవర్గం ఇస్వి రహదారిలో ప్రకృతి సహజసిద్ధంగా ఏర్పడిన ఎంతో విశిష్టమైన పురాణ స్వయంభు నల్లకొండ పాండురంగ స్వామి దేవాలయ గిరిలో కొందరి నాయకుల,అధికారుల ప్రోద్బలంతో కొండను కొల్లగొట్టి ఎర్రమట్టిని తవ్వేసి ఖజానా నింపుకుంటున్నారు. భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్న ఈ నల్లకొండను కూడా కొల్లగొట్టడంపై దేవాలయానికి వచ్చే భక్తులు, స్థానికులు, ప్రతిపక్షాలు మండిపడుతున్నారు. వైజాగ్ ఋషికొండను తవ్వేస్తున్నారని ప్రతిపక్షాలకు కల్లకుకట్టినట్టు చూపెడుతుంటే ఆ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వైకాపా మంత్రులు,ఆ ప్రాంత నాయకులు తెలుపుతున్నారు. మరి ఆదోని నల్లకొండను ఏం అభివృద్ధి చేయడానికి తవ్వారో తెలపండని గత రెండ్రోజులుగా ఆదోని సోషల్ మీడియా వేదికగా విపక్షాలను నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తుండడంతో అధికార పార్టీ నాయకులు నోరుమెదపకపోవడంతో ప్రజలు ఈ కొండను తవ్వడానికి అనుమతులు ఎవరిచ్చారని విమర్శిస్తున్నారు. అక్రమంగా ఎర్రమట్టి తవ్వారు వర్షంపడితే ఆధాటికి మట్టి కిరిగిపోయి భక్తులపైన, ద్విచక్రవాహనదారులపై కొండచరియలు పడితే ఎవరిది భాద్యత అంటూ సోషల్ మాధ్యమాల ద్వారా ప్రభుత్వాన్ని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఇదిలావుండగా ఈ కొండ తవ్వకాలు పక్కన ప్లాట్లు వేసిన రియల్టర్ల తవ్వారా మరికొంత స్థలం కలిసొస్తుందని..లేదా అక్రమ గరుసు తోడేళ్ల తవ్వారా..అనేది డాలర్ల ప్రశ్నగా మిగిలింది. సంబంధిత అధికారులు చొరవ చూపి ఆదోని ప్రజలకు నిజానిజాలు తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది..? చూద్దాం.. నల్లపాండురంగడు ఎవరిని కదిలిస్తాడో నియోజకవర్గ ప్రజలు వేచిచూడాల్సిందే మరి..

## గ్రూపు-Iకు ఎంపికైన.. పగిడ్యాల నివాసి

**- అసిస్టెంట్ అడిటర్‌గా ఎంపికకావడం పట్ల హర్షం**



**పగిడ్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త** నంద్యాల జిల్లా పగిడ్యాలకు చెందిన వంకరమాను బాలగోవిందు గ్రూపు -1 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. గ్రూపు -1 తుదిఫలి తాలను ఏపిపీఎస్సీ గురువారం ప్రకటించింది. ఏపిపిఎస్సీ కార్యాలయంలో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మెన్ గౌతమ్ సవాంగ్ గ్రూపు - 1,ఉద్యోగాలకు ఎంపికైన ఫలితాలలో నంద్యాల జిల్లా పగిడ్యా లకు చెందిన వి.బాలగోందు రాష్ట్ర ఆడిటర్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఆడిటర్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. సమాచారం తెలియడంతో బాలగో విందును పలువురు అభినంది ంచారు. బాలగోవిందు గ్రూపు -1 ఆఫీసర్‌గా ఎంపికకావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వి.బాలగోవిందు మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించారు. అయన బాల్యమంతా 1వత రగతి నుండి 10వ తరగతి వరకు పగిడ్యాలలో విద్యను అభ్య షించారు. మండల పరిధిలోని ముచ్చుమర్రి బిసి.శివారెడ్డి మెమోరియల్‌లో ఇంటర్ మిడియెట్ చదివారు. ఎంసెట్ రాసి ఇంజనీరింగ్ సీటుసంపాధింది హైదరాబాద్‌లోని సివిఆర్ ఇంజ నీరింగ్ కళాశాలలో సిసిఈ విద్యను అభ్యషించారు. అనంతరం పిజీచేశారు. యుపిఎస్‌సి శిక్షణ పొందారు.అయితే మూడు దఫాలు గ్రూప్-1 రాశారు. గ్రామ సచివాలయం పరీక్షలు రాసి పరీక్షల్లో జిల్లా టాఫర్‌గా నిలిచారు. ఉద్యోగంలో చేరలేదు. గ్రూపు -1లో ఉత్తీర్ణతసాధించాలనీ పట్టుదలతో చదవాలనీ ఆర్థికంగా తల్లిదండ్రులకు ఇబ్బంది కలగకూడదనీ బావించి ట్యూషన్లుకూడా చెప్పేవారు. గ్రూపు -1లో ఉత్తీర్ణత సాధించాలనీ పట్టుదలతో చదివాను, 2023మేలో వివాహం చేసుకున్నాను. జూన్‌లో గ్రూపు -1 మెయిన్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాను. ఆగస్టులో నిర్వహించిన ఇంటర్వ్యూలో ఎంపికయి రాష్ట్ర ఆడిటర్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్‌గా ఎంపికైనట్లు శుక్రవారం వి.బాలగోవిందు తెలిపారు.

## ఎలుగుబంటిని బందించిన.. శ్రీశైలం అటవిశాఖ అధికారులు

**: చిరుత సంచరించే ప్రాంతాల్లో అటవిశాఖ అప్రమత్తం**
**: క్షేత్రస్థాయిలో ఆత్మకూరు డిప్యూటి డైరక్టర్**



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు,18, ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ రిజర్వ్ ఫారెస్ట్‌కు నడుమ శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం నెలకొంది. ఎటు చూసిన దట్టమైన అటవిప్రాంతం.నిత్యం శ్రీశైలం మల్లన్న దర్శనార్థమై భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివస్తుంటారు. అటవి రహదారి వెంట వన్యప్రాణుల సంచరం కూడా ఉంటుంది.శ్రీశైలం రహదారుల్లో అనేక మార్లు పెద్దపులి, చిరుత,ఎలుగుబంటి, దుప్పులు,జింకలు,తదితర జంతువులు వాహనదారులు ప్రత్యక్షంగా చూసిన సంఘటనలు కూడా కోకొల్లలు.ఈ వన్యప్రాణుల సంరక్షణకు మూడు జిల్లాలకు చెందిన అటవిశాఖ ఫీల్డ్‌డైరక్టర్ కార్యలయం కూడా నెలకోని ఉంది.ఇక్కడి నుండి అటవి శాఖ అధికారులు నిత్యం వన్యప్రాణుల సంరక్షణకు ఆత్మకూరు అటవిశాఖ డిప్యూటి డైరక్టర్ ప్రాజెక్టు టైగర్ ఆత్మకూరు అధికారి అలాన్ చాంగ్ తెరాన్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ స్థానిక ఫారెస్ట్ రేంజ్ అఫీసర్ వి.నరసింహులుకు తగిన సూచనలు జారి చేస్తు సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తుంటారు.శ్రీశైలంకు చెరువలో ఉన్నా శిఖరేశ్వరం వద్ద ఎలుగుబంటి సంచారాన్ని పసిగట్టిన అటవిశాఖ అధికారుల వెంటనే అప్రమత్తం అయ్యి దానిని బందించే ప్రయత్నం ముమ్మరం చేసారు. ఆత్మకూరు డి.ఎఫ్.ఒ అలాంగ్ చాంగ్ థెరాన్ శ్రీశైలం చేరుకోని శ్రీశైలం,శిఖరం ప్రాంతాల్లో సిబ్బందితో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాగా ఎలుగుబంటిని పట్టుకునేందుకు శిఖరేశ్వరం వద్ద ఏర్పాటు చేసిన మూడు బోనులను పరిశీలించారు.అదే విధంగా శ్రీశైలంలోని చిరుత పులి సంచరించే ప్రదేశాన్ని కూడా పరిశీలించారు. రేంజ్ సిబ్బందికి మరియు వైల్డ్‌లైఫ్ రెస్యూ సిబ్బందికి తగిన సూచనలు చేసారు. శిఖరేశ్వరం వద్ద ఏర్పాటు చేసిన బోనులో ఎట్టకేలకు అర్ధరాత్రి సమయంలో ఎలుగుబంటిని చాకచక్యంగా బందించారు.బోనులో చిక్కిన ఎలుగుబంటిని అటవిశాఖ ఉన్నాతాదికారుల సూచనల మేరకు డిప్యూటి డైరక్టర్ అలాన్‌చాంగ్ ధెరాన్ సూచనల మేరకు రెస్యూక్యూ టీం,సిబ్బంది కలసి వెలుగోడులోని సూదం అటవి ప్రాంతానికి వాహనంలో తరలించడం జరిగింది.ఈ సందర్భంగా డిప్యూటి డైరక్టర్ అలాన్‌చాంగ్ దెరాన్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ శ్రీశైలంకు శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనంకు వచ్చే భక్తులకుకాని, రహదారి మార్గంను ప్రయాణం చేసే వాహనాదారులకు కాని వన్యప్రాణుల నుండి ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా తగిన విధంగా తమ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తం వహిస్తూ విధులను నిర్వర్తించడం జరుగుతుందని అన్నారు.ఎక్కడైన వన్యప్రాణుల సంచారం తమకు తెలిసిన వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.ఇందుకు అటవిమార్గం రహదారి గుండా ప్రయాణం చేసే వాహనదారులు అటవి శాఖకు కూడా సహకరించాలని వారు కోరారు. వన్యప్రాణుల సంరక్షణకు అందరం కలసి పనిచేయాలని సూచించారు.ఈ వన్యప్రాణి సంరక్షణలో శ్రీశైలం ఎఫ్.ఎస్.ఒ మధన్‌కుమార్, ఎఫ్.బి.ఒ ఠాగూర్, ఎన్ఎస్‌టిఆర్ డాక్టర్ వెన్లి మరియు వైల్డ్‌లైఫ్ రెస్క్యూ టీం,రేంజ్ సిబ్బంది పాల్గోన్నరన్నారు.



## జగనన్న పాలనలో.. రాష్ట్రం సుభిక్షం

**- సంక్షేమ పథకాల ద్వారా రూ.23కోట్ల40లక్షలు లబ్ధి : మంత్రి గుమ్మనూరు జయరాం**

**ఆలూరు/హొళగుంద,ఆగస్టు 18,ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామానికి విచ్చేసిన మంత్రి జయరాంకు వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు శాలువా, పూలమాలలు, బాణా సంచా పేలుస్తూ తప్పెట్లతో ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామ సచివాలయాన్ని సందర్శించి గ్రామ సచివాలయ సేవల గురించి ఆరాతీశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్ర ప్రభుత్వం గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. అవినీతి,వివక్షతకు తావివ్వకుండ పరిపాలన అందించడమే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. గ్రామ సచివాలయాల్లో దాదాపు 35ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. పింఛన్, రేషన్ కార్డు,ఇంటిపట్టాలు,తాగునీటి సమస్య, ఆరోగ్యం, రెవెన్యూ, భూముల సర్వే,శిశు సంక్షేమం,పౌల్ట్రీ ఇలాంటివి ఎన్నో గ్రామ సచివాలయాల్లో అర్జీ పెట్టుకున్న 72గంటల్లోపు సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల్లో ప్రజలు పథకాలు సద్వినియోగం చేసుకునే విధంగా సచివాలయ సిబ్బంది చర్యలు తీసుకోవాలని మంత్రి జయరాం సూచించారు. అనంతరం గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని బుక్‌లెట్‌లను అందచేశారు. సిఎం జగన్ దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రోజురోజుకు ప్రజాధారణ పొందుతుందన్నారు. హెబ్బటం గ్రామంలో సంక్షేమ పథకాల ద్వారా దాదాపు రూ.23కోట్ల40లక్షలు అర్హులైన వారికి లబ్ధిచేకూరిందన్నారు. గ్రామంలో ఉరుకుంద ఇంటివద్ద నుండి నాగప్ప కట్ట వరకు సిసిరోడ్డు రూ.4లక్షలు ప్రతిపాదనలు సిద్ధంచేయాలన్నారు. సచివాలయం నుండి మెయిన్ రోడ్డు వరకు రూ.7లక్షలతో సిసిరోడ్లు,డ్రైనేజీలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామ సచివాలయం నిధులతో డ్రైనేజీ,రోడ్ల కొరకు ప్రణాళికలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలన్నారు. గ్రామంలో నాడు-నేడు ద్వారా నూతన అంగన్‌వాడి కేంద్రానికి ప్రణాళికలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు,వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా, ఎంపిపి నూర్జహాన్ తనయుడు ఈసా,జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ బావ శేషప్ప,ఆలూరు మండల కన్వీనర్ వీరేష్,సింగిల్‌విండో ఛైర్మన్ మేలిగిరి మల్లికార్జున, ఇంగళదహాల్ మల్లికార్జున,కోగిలతోట మాజీ సర్పంచ్ వెంకటేష్,వైకాపా నాయకులు నాగప్ప, బీరప్ప, అయ్యాలప్ప,ఉరుకుందప్ప,ఎస్‌కె గిరి, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 41 మంది ఎస్సైలకు సిఐలుగా పదొన్నతులు

**: కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సిఐలు.**



**కర్నూలు, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ప్రజలకు మంచి సేవలందించాలని పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని కర్నూలు రేంజ్ డిఐజి సూచించారు. రాయలసీమ రేంజ్ లో ని 41 మంది ఎస్సైలకు సిఐలుగా పదొన్నతి కల్పిస్తూ కర్నూలు రేంజ్ డిఐజి ఎస్. సెంథిల్ కుమార్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. పదొన్నతులు పొందిన సిఐలు శుక్రవారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో డిఐజి ఎస్. సెంథిల్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సంధర్భంగా డిఐజి మాట్లాడారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు భరోసాగా నిలుస్తూ పారదర్శకత, జవాబుదారీతనం, సత్వర స్పందన, బాధ్యతాయుతమైన సేవలే పరమావధిగా విధులు నిర్వర్తించాలని సూచించారు. రాయలసీమ రేంజ్ పరిధిలోని కర్నూలు, నంద్యాల, కడప, అన్నమయ్య, అనంతరపురం , సత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు చెందిన ఎస్సైలు సిఐలుగా పదొన్నతి పొందారు. ఇందులో ఎక్కువ శాతం 2009 బ్యాచ్ కు చెందిన వారు ఉన్నారు. ఇందులో వి.శ్రీనివాస్ - చిత్తూరు, పి. రామాంజులు- కర్నూలు, ఏ.పి. మస్తాన్ - ఇంటలిజెన్సీ, డి.గోపి - తిరుపతి, టి.నాగమణి - అనంతపురం, ఎం.తిమ్మయ్య - తిరుపతి, బి. వెంకట శ్రీహర్ష - సత్యసాయి , కె.రమణారెడ్డి -ఇంటలిజెన్సీ, ఎన్. శేఖర్ - ఏపి ట్రాన్స్కో, ఎం.సోనక్క - కర్నూలు, బి. వెంకట శశిరేఖ - హైదరాబాదు. ఎస్.సూర్యమౌళి - నంద్యాల, వై. ప్రవీణ్ కుమార్ రెడ్డి - ఏపి ట్రాన్స్కో, పి.మహానంది - అనంతపురం పిటిసి, జాకీర్ - అనంతపురం, హేమంత్ కుమార్ - సత్యసాయి, పి. రాజారమేష్ - వైఎస్ఆర్ కడప, జి. నిత్య బాబు - చిత్తూరు, కె.గోపాల్ రెడ్డి - కర్నూలు, ఎన్. ప్రవీన్ కుమార్ - తిరుపతి, ఎస్.కె. చాంద్ బాషా - అనంతపురం, బి. రాఘవరెడ్డి ? అనంతపురం, యు. వలి బాషా - అనంతపురం, ఎం.మనోహర్ - చిత్తూరు, పి.వెంకటేశ్వర్లు - అన్నమయ్య. బి. రామక్రిష్ణారెడ్డి - అనంతపురం, ఎస్. చిరంజీవి - ఏపి ట్రాన్స్కో, ఎం.శ్రీకాంత్- అనంతపురం, ఎస్.హనుమంతప్ప - తిరుపతి, కుర్వ దస్తగిరి - ఏపి ట్రాన్స్కో, జి.ప్రసాద్ రావ్ - ఇంటలిజెన్సీ, కె.వెంకటరమణ - సత్యసాయి, ఎస్. వంశీధర్ - తిరుపతి, ఆర్.రమేష్ - ఏసిబి, వై. పవన్ కుమార్ - కర్నూలు, ఎం. మంజునాథ్ రెడ్డి - తిరుపతి, ఆర్. వినోద్ కుమార్ - తిరుపతి, వి.రమేష్ - అనంతపురం పిటిసి, ఎం.శ్రీనివాసులు - సిఐడి, ఏ.గంగాధర్ - ఇంటలిజెన్స్, జి. ప్రకాష్ కుమార్ - తిరుపతి జిల్లాలకు చెందిన వారికి పదొన్నతులు లభించాయి.

## టీడీపీ ప్రభుత్వానికి సుబ్రమణ్యేశ్వర స్వామి ఆశీస్సులతో అధికారం సాధ్యం

**- మాజీ ఎమ్మెల్యే భూమా**

**నంద్యాల రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** గత నాలుగు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం పేద ప్రజల ఆర్థిక భారాన్ని మోపిందని వారు చితికిపోతున్నారని ప్రతి కార్యకర్త ఎప్పుడు ఎన్నికలు వస్తాయా.. ఎప్పుడు ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడుని కూర్చుబెడుదామని ప్రజలు ఎదురు చూస్తున్నారని అందుకు అనుగుణంగా సుబ్రమణ్యేశ్వరస్వామి ఆశీస్సులతో అధికారం సాధ్యమవుతుందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల మండలం పుసులూరు గ్రామంలో సుబ్రమణ్యేశ్వరస్వామి నాగులకట్ట విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకో ప్రభుత్వం పోవాలి... సైకిల్ ప్రభుత్వం రావాలి అనే నినాదంతో గ్రామంలో కార్యకర్తలు ఉత్సాహంతో నినాదాలు చేశారు. ప్రతి కార్యకర్త ధైర్యంతో పోరాడి రాబోయే ఎన్నికల్లో ప్రజల మద్దతుతో అత్యధికంగా ఓట్లు సాధించి నంద్యాల జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకునేందుకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో దండె నాగేంద్రప్రసాద్, లక్ష్మీనారాయణ, రామకృష్ణయ్య, శివనాగయ్య, గోవర్ధన్, ఆదిశేషయ్య, సుబ్బారెడ్డి, ప్రభాకర్, భవనాశి పుల్లయ్య, పోలూరు గోపాల్‌రెడ్డి, సతీష్‌కుమార్‌తోపాటు కానాల గురునాధ్‌రెడ్డి, బంగారు జగదీష్, శ్రీనివాసులు బుజ్జి పాల్గొన్నారు.



## జ్ఞాపకాలకు మధుర స్వప్నం.. ఫోటో ప్రతి రూపం..

**- చెరిగిపోని మధుర జ్ఞాపకాలకు ప్రతిబింబం.. ఒక దృశ్యం సజీవ సాక్ష్యం..**
**- నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం..**

**కోసిగి, ఆగస్టు 18, ప్రభాతవార్త** ఫోటో, వీడియో ఆల్బమ్.. ప్రతి ఒక్కరి జీవితంలో వాటికి ప్రత్యేక స్థానం ఉంటుంది.. మధురమైన జ్ఞాపకాలుగా భద్రపరుచుకుంటారు.. పుట్టినప్పటి నుండి తనువు చాలించేంత వరకు మనకు ఎన్నో సందర్భాలల్లో తీపి గుర్తులుగా మిగిలేవి ఫోటోలు, వీడియోలు మాత్రమే.. ఫోటోలు ఎన్నో సంఘటనలకు సాక్ష్యాలుగా, ప్రతి వ్యక్తికి ఒక తీపి గుర్తులుగా జీవితాంతం మిగిలి ఉంటాయి..



ఫోటో..ఎన్నెన్నో అందాలను కళ్లకుగడుతుంది.. మనస్సును ఆహ్లాదపరుస్తుంది.. ప్రకృతి రమణీయతను ఒడిసిపట్టి చూసేవారినీ ఊహల్లో విహరింపజేస్తుంది.. సమయం..సంబరాన్ని బట్టి అనేక వర్ణాలను పులుముకుని.. పులకరింపు జేస్తుంది.. కరిగే కాలంలో చెదిరిపోని మధుర జ్ఞాపకాలకు ప్రతిబింబంగా నిలిచి.. ఉత్తేజపరుస్తుంది" " చిత్రం వంద మాటలకు సమానం.. ఏ సమస్యనే గానీ, ఒకరి దీనస్థితిని గానీ ఇట్టే వివరించే ఆస్కారం ఫోటోలకే ఉంది.. అలాగే ఏనాడో జరిగిన శుభకార్యాలు, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడుతాయి..ముఖ్యంగా ఫోటో జీవితంలో సమాంతరంగా ప్రయాణిస్తోంది.. మనిషి పుట్టుక నుంచి చావు వరకు ఉన్న బంధాలను బందిస్తుంది.. చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, రాజకీయం ఇలా ఏ రంగాన్ని పదిల పరచాలన్నా ఒక్క ఫోటోకే సాధ్యం.. ఇలాంటి ఫోటోగ్రఫీకి ఆధారం చిత్రకళే.. అయితే దీనితో పాటు అందరికి అందుబాటులోకి వచ్చింది ఫోటో.. ఇలాంటి ఈ రంగానికి సృజన కూడా తోడవడంతో ఇంట్లోని ఫ్రేములన్నీ ఫోటోలతో నిండిపోతాయి.. ఒకప్పుడు ఫోటోలు తీసుకోవాలంటే స్టూడియోలకు వెళ్లాల్సి వచ్చేది.. వాటి కోసం రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చేది.. ప్రస్తుతం మొబైల్స్ చేతిలో ఉంటే కెమెరా ఉన్నట్లే, ఏ ప్రాంతానికెళ్లినా.. ఏ అందమైన దృశ్యం కంటబడినా.. ఇట్టే బంధించవచ్చు.. శనివారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో గురించిన విశేషాలు తెలుసుకుందాం"..

1800వ సంవత్సర కాలంలో ఫ్రాన్స్‌లోని లూయిస్ మాండే డాగురే అనే చిత్రకారుడితో ధనవంతులు, రాజు కుటుంబీకులు తమ చిత్రాలను గీయించుకునేవారు.. ఒక్కో చిత్రం గీయడానికి ఎనిమిది గంటలకు పైగానే పట్టేది.. ఇక 1827 ప్రాంతంలో జోసెఫ్ నెస్ఫర్ నీప్సే అనే శాస్త్రవేత్త..




# జ్ఞాపకాలకు మధుర స్వప్నం..ఫోటో ప్రతి రూపం..

**(తరువాయి)** జెల్‌బాల్స్‌ను ఉపయోగించి తన ఇంటి ముందున్న పావురం గూడును చిత్రించారు.. ఇందుకు అతను ఎనిమిది గంటల పాటు ఫ్రేమ్స్‌ను ఎక్స్‌ఫోజ్ చేయాల్సి వచ్చిందట.. ఈ ప్రక్రియను 'హీలియోగ్రఫీ' అని పేరు పెట్టారు..ఈ విషయం తెలుసుకున్న డాగురే అనే మరో శాస్త్రవేత్త నీప్సెతో కలిసి ప్రయోగాలు చేసి ఫోటోగ్రఫికి ఒక రూపాన్నిచ్చారు.. క్రమంగా ఎక్స్‌ఫోజ్ చేసే సమయాన్ని ఎనిమిది గంటల నుంచి ఒక గంటకు తగ్గించగలిగారు.. దీనిపై డాగురే 1839 ఆగస్టు 19వ తేదిన ఫ్రెంచ్ ప్రభుత్వం నుంచి పేటెంట్ హక్కును పొందారు.. అప్పటి నుంచి ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఛాయా చిత్ర దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.. ఇదే కాక ఏప్రిల్ నెలలో కూడా ప్రపంచ పిన్‌హోల్ ఫోటోగ్రఫీ డేను కూడా ఏప్రిల్ చివరి ఆదివారం నిర్వహిస్తున్నారు.. అయితే నీప్సేకి ముందు ఎంతో చరిత్ర ఉంది.. కానీ పారిస్‌లో మొట్టమొదటి శాశ్వత ఫోటోగ్రఫీని సృష్టించింది మాత్రం నీప్సేనే.. అప్పటి నుండి ఫోటోగ్రాఫిక్ మీడియం ఎంతో ఘనత సాధించింది..

దృశ్యాన్ని స్థిర చిత్రంగా భద్రపర్చిన క్రమం నుంచి చలన చిత్రంగా వీడియోగ్రఫీ కూడా పరిణామం చెందటం మరో చరిత్రకు తార్కాణం..

**ఫోటో చిత్రీకరణ:** అబ్స్క్యూరా అనే చీకటి గది నుంచి కెమెరా అనేక వెలుగుల్లోకి నడిచింది.. ఇక లెన్స్(కటకం), ఫోకస్(దృష్టి), ఎక్స్‌ఫోజర్, రియల్ ఇమేజ్, ఎలక్ట్రానిక్ ఇమేజ్ సెన్సార్, పిక్సెల్, ఎలెక్ట్రికల్ ఛార్జ్, ఎలెక్ట్రానిక్ ప్రాసెసింగ్‌ల వంటివి ఎన్నో చేరి, డిజిటల్ ఇమేజ్ దాకా నేటి ఫోటోగ్రఫీ ప్రయాణించింది.. వ్యాపారం, శాస్త్రీయ రంగం, తయారీ రంగం, వినోదరంగం, ప్రసార మాధ్యమాల్లో ఫోటోగ్రఫీ ఆవశ్యకత ఎంతో ఏర్పడింది.. నలుపు, తెలుపు నుంచి కలర్ ఫోటోల వరకు, ఆపై డిజిటల్ ఫోటో నుంచి హైస్పీడ్ ఫోటోగ్రఫీ వరకూ ఫోటోగ్రఫీ చేసిన ప్రయాణం అసామాన్యమైనది.. ఇప్పుడు రక్షణ, పోలీసు, భద్రతా బలగాలు ఫోటోగ్రఫీని పర్యవేక్షణకు, గుర్తింపుకు, డేటాని భద్రపర్చటానికి ఉపయోగిస్తున్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంకు ఇరువురు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు18, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు మహనంది వాస్తవ్యులు కుశాల్ కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులు రూ.1,01,116/-ల విరాళమును, అదే విధంగా హైదరబాద్ వాస్తవ్యులు అశోక్‌గౌడ్ కుటుంబ సభ్యులు రూ.1,01,116/-ల విరాళమేను ఇరువురు దాతలు దేవస్థానం విరాళాల కేంద్రం పర్యవేక్షకులు హిమబిందుకు అందజేసారు. ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు. తదుపరి ఇరువురి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

## ఉత్తమ తహశీల్దార్ విష్ణుప్రసాద్‌కు సన్మానం

**పత్తికొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ఇటీవల స్వాతంత్ర్య దినోత్స వ వేడుకల్లో ఉత్తమ తహశీల్దార్‌గా అవార్డు అందుకున్న పత్తికొండ తహశీల్దార్ విష్ణుప్రసాద్‌ను శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఏపి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ వెంకటేశ్వర్లు మాదిగ, జిల్లా అధ్యక్షులు పులికొండ మాదిగలు శాలువా, పూలమాలతో సన్మానించారు. తహశీల్దార్ విష్ణుప్రసాద్ ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని వారు ఆకాంక్షించారు. రంగస్వామి, మండల అధ్యక్షుడు సుధాకర్, ఫోటో రాజు, ధనుంజయ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పకడ్బందిగా 9వ వార్డు ఉపఎన్నికల ఏర్పాట్లుపూర్తి

**పగిడ్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త :**

పగిడ్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని 9వవార్డుకు శనివారం జరగనున్న ఉప ఎన్నికలకు సంబంధించి అన్నిఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.సుభాన్ తెలిపారు. పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్య, నందికొట్కూరు సిఐ విజయభాస్కర్, ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున, ఎఎస్ఐ కృష్ణుడు పరిశీలించారు. ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్తగా చర్యలు చేపట్టామనీ, ఓటర్లకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేపట్టామనీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.సుభాన్ తెలపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**:-రూ.లక్ష మద్యం పట్టివేత :-ఇద్దరిపై కేసు నమోదు..ఒకరు పరారీ**

**మాల్లి(మంత్రాలయం), ఆగస్టు 19, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని మాధవరం మాలపల్లి సర్కిల్‌వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ జయరాం నాయుడు శుక్రవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు గోనెగండ్ల మండలం, గంజళ్ళి గ్రామానికి చెందిన అరవ ఉరుకుంద, ఎమ్మిగనూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన నల్లబోతుల సమరం అనే ఇద్దరు వ్యక్తులు రెండు స్కూటర్లపైకర్ణాటక మద్యం తీసుకెళుతుండగా తమ సిబ్బందితో దాడిచేసి మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. అయితే ఈ ఇద్దరి వ్యక్తులతో పాటు మరోవ్యక్తి ఉండగా మమ్ములను చూసి పరారీ అయినట్లు చెప్పారు. ఈ ఇద్దరు వ్యక్తుల వద్దనుండి 18 కర్ణాటక మద్యం బాక్సులను పట్టుకున్నట్లు తెలిపారు. వీటిలో మొత్తం 1728 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటివిలువ బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.లక్ష ఉంటుందన్నారు. ఈ వ్యక్తులపై కేసు నమోదుతో పాటు వీరు ఉపయోగించిన స్కూటర్లను సీజ్ చేశామన్నారు. వీరివెంట ఎస్ఐ సోమశేఖర్‌రావు హెడ్ కానిస్టేబుల్స్ గోపాల్, లింగప్రసాద్, గౌస్ రబ్బానీ కానిస్టేబుల్స్ రామచంద్రుడు, నరసింహారెడ్డి, భరత్, రాధమ్మ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వానికి మచ్చ తెస్తున్న సచివాలయ సిబ్బంది

**:- సురక్ష ప్రోగ్రాంలో పత్రాలు పంపిణీపై నిర్లక్ష్యం**

**మద్దికెర, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు పట్టుకొమ్మలు సచివాలయాలు అందులో సిబ్బందిని నియమించి లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తిస్తూ వారికి గుర్తింపు తెచ్చాడు. అయితే సచివాలయంలో సిబ్బంది మాత్రం మా ఉద్యోగాలు పర్మినెంట్ అయ్యాయి మమ్మల్ని ఎవరు ఏమి చేసుకోలేరు అన్నట్లుగా విధులు నిర్వహిస్తున్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉచితంగా వివిధ పత్రాలను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి జగన్ చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు దరఖాస్తుదారులకు నిన్నటివరకు అందచేయలేదు. అదేవిధంగా వైఎస్సార్ చేయూత పథకానికి ఫీల్డ్ వెరిఫికేషన్‌కు లబ్దిదారుల ఇంటి దగ్గరికి వెళ్లకుండ సచివాలయం చుట్టూ లబ్దిదారులను తిప్పుకుంటున్నారు. దీంతో అసహనానికి గురైన మహిళలు ప్రభుత్వంపై చిందులు వేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు మండల కేంద్రంలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంపై దృష్టి సారించి విధులు సక్రమంగా నిర్వహించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందించిన కాటసాని ఓబుళరెడ్డి

**బనగానపల్లె, ఆగస్టు18, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం మంగళవారంపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని విద్యార్థిని, విద్యార్థులకు క్రీడా సామాగ్రిని బనగానపల్లె వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి అందజేశారు. అనంతరం ఆటపాటలతో విద్యార్థులు అలరించారు. అనంతరం కాటసాని ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాటసాని ఓబుళరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలోని విద్యార్థిని, విద్యార్థులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మామయ్య అలాంటివారని రాష్ట్రంలోని విద్యార్థులందరికి జగన్ మామయ్య అని అందుకే ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నాడు నేడు కార్యక్రమం ద్వారా రూపురేఖలను మార్చడం జరిగిందని చెప్పారు. విద్యార్థుల కోసం జగన్ మామయ్య ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులందరూ కూడా మంచిగా చదివి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతోనే జగనన్న మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందించడం జరుగుతుందని చెప్పారు. బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏ సమస్య ఉన్నా కూడా తన దృష్టికి తీసుకురావాలని వాటిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు అత్తార్ జాహీద్ హుస్సేన్, బనగానపల్లె వ్యవసాయ మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు సన్నల జనార్ధన్‌రెడ్డి, కటికవానికుంట మోహన్‌రెడ్డి, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యాయులు బి.మాధవస్వామి, యాగంటప్ప, రాజు నాయక్, ప్రసాదరెడ్డి, అనిఫ్, లక్షణమూర్తి, ఖాద్రీ, బాలపుల్లయ్య, సుధాకర్, జరీనా బేగం, వరలక్ష్మి, గౌస్ మొహిద్దీన్, ఓబుళమ్మ, వెంకటయ్య, సాయి రాంబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన మాజీ ఎమ్మెల్యే కుమారుడి కుటుంబాన్ని పరామర్శ

**తుగ్గలి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** పత్తికొండ మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులు హైదరాబాద్ నగరంలో తమ కుటుంబ సభ్యుల ఫంక్షన్‌కు హాజరై తిరిగి స్వగ్రామానికి వస్తున్న తరుణంలో రోడ్డు ప్రమాదానికి గురై కర్నూలు నగరంలోని గౌరీగోపాల్ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న శ్రీనివాసరెడ్డి భార్య రంగమ్మను అలాగే చికిత్స పొంది ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న స్వర్గీయ ప్రహ్లాదరెడ్డి సతీమణి ఉప్పర్లపల్లి సింగిల్‌విండో అధ్యక్షురాలు విజయమ్మలను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగ, వైఎస్సార్ యువసేన నాయకులు వడ్డే రంగస్వామి, తెలుగు శ్రీరాములు శుక్రవారం వేర్వేరుగా పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గురైన వారు త్వరగా కోలుకోవాలని ప్రమాదంలో గాయపడిన వారందరికి భగవంతుడు ధైర్యాన్ని అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజశేఖర్ మాదిగ, ఏసేబు మాదిగ, ప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## భూపోరాటాలకు సిద్ధం కండి... ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి - సీపీఐ

**నంద్యాల టెక్కె, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంతోమంది పేదలు ఇళ్ల స్థలాలు, సాగుభూములు లేక అల్లాడుతుంటే ఈప్రభుత్వం పెత్తందార్లకు అప్పనంగా దోచిపెడుతుందని అందుకు భూపోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశంలో సీపీఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కె.రాధాకృష్ణ, వ్యకాస జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జరిగింది. సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ జిల్లాలోని సాగుభూముల కోసం ఉపయోగపడే స్థలాల కోసం అధికార పార్టీ నాయకులు, భూస్వాములు ఆక్రమించుకుని రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని లేనిపక్షంలో భూపోరాటాల ద్వారా స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం మహసభలు సెప్టెంబరులో బాపట్లలో జరుగుతాయని అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు. నంద్యాల జిల్లాలో సీపీఐ బస్సు యాత్ర 1వ తేదిన ప్రవేశిస్తుందని పెద్దసంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో మహేశ్వరమ్మ, ప్రతాప్, లక్ష్మీదేవి, మాణిక్యమ్మ, ముంతాజ్, రాణి, బాలవర్ధరాజు, సుంకన్న, సామ్యేల్ తదితరులు పాల్గొన్నారు.

## 10వేల మంది ఉపాధ్యాయులకు మూడునెలలుగా జీతాల్లేవు.. ఎలా బతకాలి

**- నేడు డీఈఓ కార్యాలయం ఎదురుగా ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన**

**నంద్యాల టెక్కె, ఆగస్టు 18, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు, ఎంఈఓలకు వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో పనిభారం ఎక్కువ చేసి కక్షపూరితంగా వ్యవహరిస్తూ బదిలీలు అయిన ఉపాధ్యాయులకు మూడునెలలుగా సర్దుబాటు చేయడం వల్ల జీతాలు లేక ఎలా బతకాలి అంటూ ఫ్యాప్టో సంఘం నాయకులు జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. శనివారం జిల్లావ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులందరూ డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసేదుకు సిద్ధం అయ్యారు. 2023 జూన్ నెలలలో బదిలీలు, రేషనలైజేషన్ ప్రమోషన్లు రాష్ట్ర విద్యాశాఖ నిర్వహించారు. ఈబదిలీల్లో 10వేలమంది ఉపాధ్యాయులు బదిలీలు అయ్యారు. మూడునెలలు కావస్తున్నా జీతాలు అందడం లేదు. బదిలీలల్లో రిలీవర్ రాలేదు. ఇన్ని సమస్యలతో సతమతమవుతున్న మాపై కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు. పాఠశాలల పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులపై ఒత్తిడి తెస్తూ విద్యావ్యవస్థను గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు. జీఓ నంబరు 117 పేరుతో ఉపాధ్యాయులను మానసిక ఆందోళనకు గురి చేస్తున్నారని పనిసర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. 117 జీఓను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో ఛైర్మెన్ మాధవస్వామి, జిల్లా సెక్రటరీ జనరల్ మేకల సుబ్బన్న, డిప్యూటీ సెక్రటరీ జనరల్ కేవీ.శివయ్య, ప్రసాద్, కార్యదర్శి శ్రీనివాసులు, ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈపూరి గోపాలకృష్ణ, ఫ్యాప్టో జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నరసింహస్వామి దేవాలయానికి రూ.2 లక్షలు విరాళం

**మంత్రాలయం, ఆగస్టు 18, ప్రభాతవార్త:** కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ నరసింహస్వామి(ఈరన్న) దేవాలయానికి రూ.2 లక్షలు విరాళం అందించినట్లు కల్లుదేవకు ంట సొసైటీ ఛైర్మెన్ కె.రఘునాథ్‌రెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు రాజగోపుర నిర్మాణానికి రూ.1,01,116 అదేవిధంగా శాశ్వత అన్నదానానికి రూ.1,02,000 విరాళం అందించినట్లు చెప్పారు. విరాళం అందించిన దాతలకు దేవస్థాన ఆలయ అధికారులుశ్రీ స్వామివారి దర్శనం, శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం వీరిని పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన నాయకులు విఖ్యాత్‌రెడ్డి, ఆలయ ఉప ప్రధాన అర్చకులు పూజన్నస్వామి, ఉమేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాసిస్టు పోస్టుకు ధరఖాస్తులు ఆహ్వానం

**పెద్దకడబూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెద్దకడబూరులో ఉన్న అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీ నందు ప్రధానమంత్రి భారతీయ జనసాధి కేంద్ర మెడికల్ ఫేర్ అండ్ బిల్లింగ్ జనరిక్ మెడిసిన్ నందు పనిచేసేందుకు బి-ఫార్మసీ చేసిన వారినుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సొసైటీ కార్యదర్శి మురళధర్‌రెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఆసక్తిగల మేల్, ఫిమేల్ నిరుద్యోగులు ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. పూర్తి వివరాలకు సొసైటీ కార్యదర్శి 9704576652, 7013826984 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు - ఎస్ఐ నాగార్జున

**పగిడ్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త :** శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవనీ ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున తెలిపారు. శనివారం పగిడ్యాల గ్రామ పంచాయతీ పరిధిలోని 9వవార్డుకు జరగనున్న ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో తగిన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల సమసమయంలో ఏలాంటిగోడవలకు పాల్పడరాదన్నారు. ఏమైన సమస్యలు వుంటే తమ దృష్టికితీసుకునిరావాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవనీ, ఎంతటివారినైనాఉపేక్షించేదిలేదనీ ఎస్ఐ నాగార్జున హెచ్చరించారు.

## రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**దేవనకొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ఈ నెల 23న ఎమ్మిగనూరు పట్టణంలో సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యం అనే అంశంపై జరిగే రౌండ్‌టేబుల్ సమావేశానికి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం దేవనకొండలో బడుగు, బలహీన వర్గాల ఐక్యవేదిక కార్యాలయంలో బడుగు, బలహీన వర్గాల నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మద్దూరు సుభాష్ చంద్రబోస్, దేవపూజ, ధనుంజయ ఆచారి, బత్తుల లక్ష్మీకాంతయ్య, బడుగు, బలహీన వర్గాల ఐక్యవేదిక సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో తమ సామాజిక వర్గానికి సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ అభ్యున్నతికి న్యాయం జరుగుతుందా..లేదా..అని ప్రతిఒక్కరు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మన సామాజిక వర్గాలకు న్యాయం చేస్తారనే నమ్మకంతో మనమంతా వైసిపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరుదామన్నారు. 2024లో మరోసారి అఖండ విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి సామాజిక వర్గాలకు చెందిన నాయకులు, నాయకురాళ్లు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాలింగడు , రాజు, పాండు, ఎర్రమల, కౌలుట్ల, లక్ష్మన్న తదితరులున్నారు.

## ఎస్‌సి చట్టాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తాం

**మద్దికెర, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ఎస్‌సి చట్టాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి ప్రతి ఎస్‌సి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తామని జిల్లా ఏపి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పారా రాఘవేంద్ర అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో విపరీతంగా ఎస్‌సిలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయన్నారు. భాదితులకు అవగాహన లేక అధికారులను ఆశ్రయించడం లేదన్నారు. తుగ్గలి మండలం ఎద్దులదొడ్డి గ్రామంలో ఒక మహిళ అత్యాచారానికి గురైన సంఘటన చాలా దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం సకాలంలో భాదితురాలిని, వారి కుటుంబ సభ్యులను అన్ని రకాలుగా ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం పదిలం

**దేవనకొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ రఘురాంరెడ్డి, దేవనకొండ మెడికల్ ఆఫీసర్ కళ్యాణ్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన దేవనకొండలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం సబ్‌యూనిట్ అధికారి సాయిబాబా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘురాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి వారం తప్పకుండ డ్రైడే ఫ్రైడే నిర్వహించాలన్నారు. దోమల నివారణను అరికడితే డెంగ్యూ, మలేరియా, మెదడువాపులాంటి వ్యాధులు నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఈశ్వరయ్య, సూపర్‌వైజర్ హనుమంతమ్మ, ఏఎన్ఎం వెంకటమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్వచ్ఛ భారత్ కార్మికుల వేతనాలు చెల్లించాలి

**కొత్తపల్లి, ఆగస్టు 18, ప్రభాతవార్త:** గత 14 నెలలుగా పెండింగ్‌లో ఉన్న స్వచ్ఛ భారత్ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సంధర్భంగా రాంనాయక్, భారత్ గ్రామీణ పారిశుధ్య కార్మికుల యూనియన్ నాయకులు మల్లేష్, హనుమంతు మాట్లాడుతు జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయితీ అధికారి, మండల అధికారుల చుట్టు తిరుగుతున్న అప్పుడు ఇప్పుడు అంటున్నారేగాని ఇంత వరకు ఖాతాలలో డబ్బులు పడలేదని, గట్టిగా అడిగితే చాలించుకోండి, గ్రామ సర్పంచులు మేము ఇవ్వలేమని చెబుతున్నారని, గత మూడు సంవత్సరాల క్రితం రూ.10వేలు జీతం ఇస్తామంటు జీఓ నెం. 680 వచ్చిన అది నేటికి అమలు కాలేదని వారు వాపోయారు. బండ్ల మరమ్మత్తులు, యూనిఫాం, మాస్కులు, రెండు జతల చెప్పులు ఇవ్వాలి, ప్రభుత్వం వెంటనే వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి ఉద్యోగ భధ్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు, వెంకటేశ్వర్లు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## అంకాళమ్మవారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు18, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేషఅభిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## వృద్ధులకు పాలు పండ్లు బ్రెడ్ల పంపిణీ

**బనగానపల్లె, ఆగస్టు18, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రియదర్శిని వృద్ధాశ్రమం నందు దాదాపు 50 మంది వృద్ధులకు మధ్యాహ్న భోజనం, పాలు, పండ్లు, బ్రెడ్లు కాంట్రాక్టర్ కంబగిరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తనయుడు, నియోజకవర్గ వైసీపీ యువజన నాయకులు కాటసాని ఓబుళరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిల చేతుల మీదుగా వృద్ధులకు అందజేయడం జరిగింది. శుక్రవారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కాంట్రాక్టర్ కంబగిరి వృద్ధాశ్రమంలో కేక్‌కట్ చేసి వృద్ధుల ఆనందం కోసం సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఎల క్ట్రికల్ కాంట్రాక్టర్ కంబగిరి ఆధ్వర్యంలో మున్ముందు మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు ఆకాంక్షించారు. కంబగిరి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తనయుడు కాటసాని ఓబుళరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు హాజరయ్యారు. వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్లు, మధ్యాహ్న భోజనాన్ని అందజేశారు. అనంతరం వృద్ధులతో కాటసాని ఓబుళరెడ్డి మాట్లాడారు. కాంట్రాక్టర్ కంబగిరి సేవలను కాటసాని ఓబుళరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, బండి బ్రహ్మనందరెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి, బత్తుల గంగమల్లేష్, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, సన్నల జనార్ధన్‌రెడ్డి, ఫోటోగ్రాఫర్ చంద్రమౌళి, కాంట్రాక్టర్ కంబగిరి, రాజ్‌కుమార్, గణేష్ యాదవ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యం..

**:- రౌండ్‌టేబుల్ సమావేశం విజయవంతం చేయండి**

**:- జిల్లా గ్రంధాలయ కార్పొరేషన్ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్**

**ఆస్పరి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగాలంటే ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమని జిల్లా గ్రంధాలయ కార్పొరేషన్ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలోని గ్రంధాలయ కార్యాలయంలో ఆస్పరి గ్రంధాలయ అధికారి విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా గ్రంధాలయ కార్పొరేషన్ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యమని బడుగు, బలహీన వర్గాల ఐక్యవేదిక ఈ నెల 23న ఎమ్మిగనూరులో మాచాని సోమప్ప మెమోరియల్ హాల్ నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఐక్యవేదిక సమావేశానికి ప్రజాప్రతినిధులు, మేధావులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు తప్పక హాజరు కావాలని పిలుపునిచ్చారు. గ్రంధాలయాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆస్పరి సొసైటీ ఛైర్మన్ కట్టెల గోవర్ధన్, ఎంపిపి ఉమాదేవి భర్త సుంకర రామాంజనేయులు, వైకాపా మండల కన్వీనర్ పెద్దయ్య, మండల కోకన్వీనర్ పురుషోత్తంరెడ్డి, ఆస్పరి వైసిపి నాయకులు తిమ్మప్ప, తేవుల ప్రకాష్ యాదవ్, రాజన్నగౌడ్, శివకోటి, ఆస్పరి గ్రంధాలయ నిర్వాహకుడు విశ్వనాథరెడ్డి, హనుమంతు, సోమేష్, రాజు పాల్గొన్నారు.

## 'వైభవంగా నాగ దేవుళ్ల విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు'

**అబ్దులాపురం(కొలిమిగుండ్ల), ఆగష్టు 18, ప్రభాతవార్త :** మండలంలోని అబ్దులాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ద శివాలయంలో నాగ దేవుళ్ల విగ్రహ ప్రతిష్ఠోత్సవాలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు శివారెడ్డి, సంజీవరాయుడు, రామసుబ్బారెడ్డి, శ్రీనివాసాచారి, ఇతర గ్రామ పెద్దల ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, మహ మంగళహారతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

**చాగలమర్రి, ఆగస్టు18, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని గో మహాపాదయాత్ర బృంద నాయకుడు యల్లంకి వెంకటాచార్యులు కోరారు. గో మహాపాదయాత్ర శుక్రవారం చాగలమర్రికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాటాడుతూ బాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో 60 మంది ఈనెల 6వ తేదిన సికింద్రబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయం నుండి ఈ పాదయాత్ర ప్రారంభించామన్నారు. తిరుమల, అరుణాచలం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. గోసేవతో హిందు సంస్కృతికి రక్షణ లభిస్తుందన్నారు. గోహత్యలు నిషేధించి గోసంరక్షణకు ప్రభుత్వాలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. గోవులను కాపాడుకునే బాధ్యత ప్రజలందరిదని వారు తెలిపారు.

## ఎంబాయిలో ఘనంగా చావిడి పీర్ల పండుగ

**బేతంచెర్ల, ఆగస్టు18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎంబాయి గ్రామంలో చావిడి పీర్ల పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది మొహర్రం అనంతరం చావిడి పీర్లపండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా సంబంధిత పీర్లను కొలువుచేసి ప్రత్యేక మొక్కులు తీర్చుకోవడం జరుగుతుంది. సాయంకాలం ఊరు పురవీధుల గుండా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ మంగళవాయిద్యాలతో అశేష భక్తజనం మధ్య ఊరేగింపు జరిగింది. పలువురు భక్తులు పీర్లకు వివిధ రూపాల్లో మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## గొర్రెలు మేకల పెంపకంలో మెళకువలు పాటించాలి

**చాగలమర్రి, ఆగస్టు18, ప్రభాతవార్త:** గొర్రెలు, మేకల పెంపకంలో పెంపకందారులు మెళకువలు పాటిస్తే ఆశించిన ప్రయోజనం పొందుతారని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని వెలుగు కార్యాలయంలో చాగలమర్రి, ఉయ్యాలవాడ మండలాలకు చెందిన గొర్రెలు, మేకలు పెంపకందారులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెల పెంపకందారులు శిక్షణలో తెలియజేసిన మేలైన యాజమాన్య పద్ధతులను తప్పక పాటించాలన్నారు. అనంతరం ప్యాపిలిలోని గొర్రెల పెంపకం శిక్షణ కేంద్రం మాస్టర్ ట్రైనర్స్, పశుసంవర్ధకశాఖ ఏడీ శ్రీనివాసరెడ్డి, వీఏఎస్‌లు ప్రశాంతి, శ్రీనివాసులు గొర్రెల పెంపకందారులకు వాటిలో వచ్చే వ్యాధుల గురించి మేలైన యాజమాన్య పద్దతుల గురించి, గొర్రె, మేకల పిల్లల పోషణ, పరాన్న జీవుల వల్లన వచ్చే వ్యాధుల గురించి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు సాయిబాబా, రవి, గొర్రెల పెంపకందారులు, పశుసంవర్ధకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయం ఎదుట ఆందోళన

**చాగలమర్రి, ఆగస్టు18, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు 1వ గ్రామ సచివాలయ పరిధిలో డిజిటల్ సహాయకులు లేకపోవడంతో వైఎస్సార్ చేయూత తదితర పథకాలకు ధృవప త్రాలు అందించడంలో అధికారులు తీవ్ర అలసత్వం వహిస్తున్నారని గ్రామ ప్రజలు సచివాలయం ఎదుట శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా సచివాలయంలో డిజిటల్ సహాయకుడు సెలవులో ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు వహించేవారు తమకు ఎలాంటి పనులు చేయడంలేదని వారు వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చాగలమర్రి, ఆగస్టు18, ప్రభాతవార్త:** గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా నివారణ అధికారి కామేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని డీవనిపెంట చెంచుగూడెంలో మలేరియా దోమలకు సంబంధించిన ఇతర వ్యాధులు రాకుండా గూడెం ఇళ్లల్లో డీడీటీని పిచికారి చేశారు. అనంతరం గ్రామంలోని కాలనీలో తిరిగి నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలంటూ చెంచులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చెంచుగూడెం స్పెషల్ ఆఫీసర్ ఏడీ వరప్రసాద్, అసిస్టెంట్ డీఎంవో వరప్రసాద్‌రెడ్డి, ఆళ్లగడ్డ సబ్ యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ బాలస్వామి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, శేఖర్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ పల్లవి, ఏఎన్ఎం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నైతిక విలువల రాజకీయం శిల్పాకే సాధ్యం

**: ఎథిక్స్ కమిటి ఛైర్మన్‌గా బాధ్యతలు**

**: హర్షం వ్యక్తం చేసిన వైసిపి సీనియర్ నాయకులు ప్రొఫిసర్ విజయ్‌కుమార్**

**: అన్ని సామాజిక వర్గాలక సమన్వయం చేయడమే ఎంఎల్ఏ లక్ష్యం**

ఆత్మకూరు ఆగష్టు18, ప్రభాతవార్త: వైసిపి ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాలకు సమన్వయం చేస్తూ తనదైన శైలిలో రాజకీయాలు కొనసాగించి రాష్ట్రంలోనే నైతిక విలువలతో రాజకీయం చేసే దమ్ము ఉన్న నాయకుడు ఎథిక్స్ రాష్ట్ర కమిటి ఛైర్మన్ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికే సాధ్యమవుతుందని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వైసిపి సినియర్ నాయకులు ప్రొపిసర్ విజయ్‌కుమార్ శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో దళితులకు అండగా నిలచి వారి అభ్యున్నతికి పాటుపడే విదంగా సూపరిపాలన కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్న సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాల ప్రజలకు చేరవేయాలనదే ఆయన లక్ష్యం అని కొనియడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంఎల ఏ శిల్పా చక్రపాణిరెడ్డిపై పెట్టుకున్న నమ్మకాని రాష్ట్రంలో పలువురు ఎంఎల్ఏలకు ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. మరోవైపు జగనన్న కాలనీల అభివృద్ధి పేరుతో నియోజకర్గంలో అర్హులైన ప్రతి లబ్దిదారునికి సొంతింటి కల నేరవేర్చే విదంగా కృషి చేస్తున్నారని తెలియజేశారు. నియోజకవర్గంలో గడపగడప వైసిపి కార్యక్రమానికి గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణ ప్రజల వరకు ఎంఎల ఏ శిల్పా చక్రపాణిరెడ్డిని పూలమాలలతో ఆహ్వానం పలుకుతున్నారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో దళిత వాడల అభ్యున్నతికి పాటుపడుతూ వారిని రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే ఆశయ సాదనతోనే ఎంఎల్ ఏ శిల్పా చక్రపాణిరెడ్డి రాష్ట్రంలోనే నైతిక విలువతో కూడిన రాజకీయాలు చేయడంపై నియోజకవర్గంలో పలు దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం



**మంత్రాలయం, ఆగస్టు 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 52-బసాపురం గ్రామానికి చెందిన సాగునీటి సంఘం మండల కోశాధికారి అయిన కుమ్మరి అన్నయ్య అనేవ్యక్తి గుండెజబ్బుతో కర్నూలులో ఉన్న గౌరిగోపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడానికి వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డికి ఆదేశ ంచారు. శుక్రవారం భీంరెడ్డి ఆసుపత్రికి వెళ్ళి అన్నయ్యను పరామర్శించి రూ.15,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అన్నయ్య కుటుంబానికి ఎంఎల్ఏ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భీంరెడ్డి తెలిపారు. వీరివెంట కల్లుదేవకు ంట వైసిపి నాయకులు సు ంకన్న, బసాపురం వార్డు సభ్యులు బడేసాబ్ తదితరులు ఉన్నారు.

# పోలింగ్ ఏర్పాట్లు పూర్తి



**చాగలమర్రి, ఆగస్టు18, ప్రభాతవార్త:** మండల ంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో 5వ వార్డు ఎన్నికలకై పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పూర్తిచే సినట్లు రిటర్నింగ్ అధికారి రామచంద్రరావు తెలిపారు. కేంద్రంలోని ఏర్పాట్లను ఎంపిడివో మహబూబ్ దౌలా శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ పేపర్లను అందజేసి పోలింగ్‌కు సిద్ధం చేశారు. కార్యక్రమంలో ఏవో భరణికుమారి, ఈవోపీఆర్డీ సుదర్శన్‌రావు, పంచాయతీ సెక్రటరీ స్వర్ణకుమారి తదితరులు ఉన్నారు.

# 18 బాక్సుల కర్ణాటక మద్యం పట్టివేత..
# రెండు వాహనాలు సీజ్



**ఎమ్మిగనూరు క్రైం, ఆగష్టు 18 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక సెబ్ స్టేషన్ పరిధిలోని కర్నూలు జిల్లా జాయింట్ డైరెక్టర్, స్పెషల్ ఎనో ఫ్ర్సమెంట్ బ్యూరో కృష్ణకాంత్ పటేల్ ఆదేశాల మేరకు సెబ్ సిఐ జయరాం నాయుడు అధ్వర్యంలో మంత్రాలయం మండలం మాలపల్లి బస్‌స్టాప్ నందు వాహనాలు తనిఖీలు చెయ్యగా రెండు ద్విచక్ర వాహనాలపై కర్ణాటక మద్యం బాక్సులు తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించి వారిని ఆరెస్ట్ చేసి అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు శుక్రవారం తెలిపారు. రెండు కేసులలో 18 బాక్సుల నందు 90ఎంఎల్ కు సంబంధించి దాదాపు 1728 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని గోనెగండ్ల మండలం గంజహళ్లి గ్రామానికి చెందిన అరవ ఉరుకుంద, ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీకి చెందిన నల్లబోతుల సమరంలను ఆరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అక్రమ మద్యం రవాణ చేస్తున్న రెండు స్కూటర్‌లను సీజ్ చేసినట్లు తెలిపారు. మొత్తం కర్ణాటక మద్యం విలువ మార్కెట్లో రూ.1,00,000 ఉంటుందని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ సోమశేఖర్ రావు, హెడ్‌కానిస్టేబుల్ గోపాల్, రబ్బాని, లింగ ప్రసాద్, కానిస్టేబుల్ రామచంద్రుడు, నరసింహరెడ్డి, భరత్, రాధమ్మ పాల్గొన్నారు.

# మహాసభలు జయప్రదం చేయండి



**హొళగుంద, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ఈ నెల 25,26వ తేదీల్లో కర్నూలు నగరంలో జరిగే ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలు జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ పిలుపునిచ్చారు. శుక్రవారం హొళగుందలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీరంగ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వీడాలన్నారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ మహాసభలు సెప్టెంబరు 28 నుండి అక్టోబరు 1వ తేదీ వరకు బీహార్‌లోని బెగుసరై జిల్లాలో జరుగుతున్నాయని అలాగే రాష్ట్ర నిర్మాణ మహాసభలు నెల్లూరులో సెప్టెంబరు 13,14వ తేదీల్లో జరుగుతాయన్నారు. అదేవిధంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలు ఎస్‌టియు భవనం నందు ఈ నెల 25,26వ తేదీల్లో కర్నూలు నగరంలో జరుగుతున్నాయన్నారు. ఏఐఎస్ఎఫ్ నిర్మాణం బలోపేతం చేసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాల కొరకు విద్యార్థులను పోరాటాలకు సన్నద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదరు ్శలు మల్లి, అజయ్, ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు రాజు, నాయకులు గాది, ఉరుకుంద, ఈశ్వర్, యశ్వంత్, అశోక్, విద్యార్థులు ఇమ్రాన్‌భాష, మహబూబ్‌భాషా, నాగరాజు, వీరేష్, పవన్, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు



**తుగ్గలి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పైచింతలకొండ గ్రామ సమీపంలో పొలంగట్ల హద్దు రాళ్ల విషయంలో వైసిపి కార్యకర్త ఇంద్రంపల్లి వెంకటేష్, లక్ష్మీదేవితో పాటు మరికొంత మందిపై రాళ్లదాడికి టిడిపి కార్యకర్తలను ఉసిగొల్పిన శభాష్‌పురం టిడిపి నేత ఆదినారాయణతో పాటు మరో 14మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని జొన్నగిరి ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామాంజనేయులు విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో మెలగాలన్నారు. చిన్నచిన్న విషయాలకు తగాదాపడి ఒకరినొకరు దాడులకు పాల్పడి కేసులు పెట్టుకుని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. గ్రామాల్లో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే ఇరువర్గాల వారితో చర్చించి వారి సమస్యలకు పరిష్కార మార్గం చూపుతున్నామన్నారు. అంతేకాక చిన్నచిన్న సమస్యలకు గ్రామాల్లో అల్లర్లు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించబోమని ఘాటుగా హెచ్చరించారు.

# మహిళల అభ్యున్నతే పోచమిరెడ్డి సేవాదల్ ధ్యేయం



**పత్తికొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మహిళల అభ్యున్నతే పోచమిరెడ్డి సేవాదల్ ధ్యేయమని పోచమిరెడ్డి సేవాదల్ వ్యవస్థాపకులు పోచమిరె ండ్డి మురళీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ ంలోని తేరుబజార్‌లోని పోచమిరెడ్డి సేవాదల్ కార్యాలయం నందు నాల్గో విడత కుట్టు శిక్షణ శిబిరం మురళీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు విడతలుగా పత్తికొండ కన్యకాపరమేశ్వరి ఆలయం పక్కనే ఉన్న పోచమిరెడ్డి మురళీధర్‌రెడ్డి సేవాదల్ కార్యాలయం నందు మహిళలకు కుట్టుశిక్షణ మరియు టెట్ పోలీస్ వివిధ శిక్షణలను ఇచ్చామన్నారు. నాల్గో విడతలో రెండుచోట్ల కుట్టుశిక్షణ ఇవ్వడం జరుగుతుందని దీని ద్వారా పాతపేటలో ఉండే చింతకాయల వీధి, చాకలి వీధి, కొండగిరి, ముస్లిం వీధి ప్రాంత మహిళలకు దగ్గరవుతుందన్నారు. మహిళలు కుట్టుశిక్షణ నేర్చుకుని వారి కాళ్లపై వారు నిలబడి ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు దేవరగట్టు లక్ష్మి, వార్డుమెంబర్లు లైట్ నాగరాజు, బోడా సావిత్రి, మాజీ ఉపసర్పంచ్ కె కోటేశ్వరరావు, గోవిందరాజు, మాజీ ఎంపిటిసి గణపతి, చక్కరాళ్ల కాంతరెడ్డి, పులికొండ రామానాయుడు, కుట్టు శిక్షణ తీసుకునే 200మంది మహిళలు పాల్గొన్నారు.

# పంటనమోదు తప్పనిసరి



**దేవనకొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ఖరీఫ్‌లో పంటలు సాగుచేసిన ప్రతిరైతు పంటనమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కోటకొండ గ్రామ రెవెన్యూలో జరుగుతున్న పంటనమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వారంరోజుల నుండి పంటనమోదు కార్యక్రమం జరుగుతుందని కావున ప్రతిఒక్క రైతు వారి భాధ్యతగా పంటనమోదు చేయించుకోవాలన్నారు. పంటనమోదు చేయించుకోవడంతో పాటు ఈకెవైసి కూడా ప్రతిరైతు చేయించుకోవాలని తెలియజేశారు. పంటనమోదు చేయించుకోకపోతే ప్రభుత్వం నుంచి ఇన్సూరెన్స్ గాని బ్యాంకులోను గాని పంటల మద్దతు వర్తించదని పేర్కొన్నారు.

# రైల్వే అండర్ పాస్ బ్రిడ్జికి సహకరించండి



**బేతంచెర్ల, ఆగస్టు18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హెచ్‌కొట్టాల గ్రామం నుండి ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీ ముచ్చట్ల మల్లికార్జునస్వామి ఆలయానికి వ్యవసాయ భూములకు వెళ్లేందుకు ఎలాంటి ఆటంకం లేకుండా చేపట్టనున్న రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి రైతులు సహకరించాలని తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి కోరారు. శుక్రవారం గ్రామంలోని సచివాలయంలో సంబంధిత రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. గుంతకల్ టూ గుంటూరు రైల్వే డబ్లింగ్ లైన్ తయారవుతుండడం వల్ల రైల్వేట్రాక్ పై మల్లికార్జునస్వామి ఆలయానికి వెళ్లే భక్తులు, పంట పొలాలకు వెళ్లే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశ్యంతో 6 మీటర్ల వెడల్పు, 5 మీటర్ల ఎత్తుతో రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని బ్రిడ్జి నిర్మాణ ప్రాంతంలో ఉన్న రైతులు సహకరించాలని ఆయన కోరారు. ఆయనతోపాటు గ్రామ సర్పంచ్, గ్రామపెద్దలు, రైతులు ఉన్నారు.

# రావణాసుర పాలనకు రోజులు దగ్గర పడ్డాయి - బిసి

**కోవెలకుంట్ల, ఆగస్టు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కొనసాగుతున్న రావణాసుర పాలనకు రోజులు దగ్గర పడ్డాయని మాజీ యంయల్ఎ బిసి జనార్దనరెడ్డి అన్నారు. శుక్రవారము నియోజక వర్గంలోని కలుగొట్ల గ్రామంలో బిసి పర్యటించారు. ఈసందర భ్రముగా అక్కడి తెలుగు దేశం యువనాయుడు మండల పార్టి ఉపాధ్యాక్షులు గడ్డంనాగార్జునరెడ్డి నేతృత్వంలో బారీ స్వాగతము పలికారు. అయన ఇంటింటికి తిరుగు తుండగా పూలవర్షము కురిపించారు. అనంతరము అయన ప్రతి ఇంటికి తిరుగు రాష్ట్రంలో సాగుతున్న రావణసుర పాలనను గురించి వివరిస్తు ముందుకు సాగుతున్నారు. అనంతరము విలేక్లతో అయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పార్టికి అందులో ఉన్న రాక్షసులకు రోజులు దగ్గర పడ్డాయాని చెప్పారు. ముఖ్యంగా ప్రజలకు అది చేస్తాను ఇది చేస్తాను అంటు నవరత్నాల పేరుతో చెప్పి నవ మోసాలు చేస్తున్నాడని చెప్పారు. ముఖ్యంగా ఏ ఇంటిలో అడిగిన మహిళలు కరెంటు బిల్లు చూపిస్తు షాక్ అవుతున్నారని చెప్పారు. పెంచను అని చెప్పి ఇప్పటికి 7సార్లు కరెంటు చార్జ్జిలు పెంచారని చెప్పారు. అలాగే రేషన్ కార్డులు తీసి వేసి కొత్తవి ఎక్కడ ఇవ్వలేదని ఆరోపించారు. అమ్మవడి ఇస్తునే నాయన బుడ్డికి రేట్లు పెంచి దోచుకుంటున్నారని ఆరోపించారు మనకు ఇసుక బంగారము కంటే అదికమైందన్నారు. మన ఇసుక బెంగులూరు ముంబాయి, చెన్నయ్‌లో దొరుకుతున్నది తప్ప ఇక్కడ దొరకడము లేదని ఆరోపించారు. రైతు ప్రభుత్వం అని చెప్పి ప్రాజెక్టులను నిర్వీర్యము చేస్తున్నాడని చెప్పారు. ఇప్పటి ఒక్క రైతు



కూడా అనందము లేదని చెప్పారు. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్న కూడా ఇప్పటికి వరకు రైతులు కనీసము 10శాతము కూడా పంటలు సాగు చేయలేదని చెప్పారు. రాష్ట్రాన్ని సర్వనాశము చేశారని చెప్పారు ఒక్క చాన్సు పేరుతో 20సంవత్సరాలు వెనకు రాష్ట్రాన్ని నెట్టారని ఆరోపించారు. తాముఅదికారములోకి వస్తే యువతకు భవిషత్తు గ్యారెంటి ఇస్తామని ,అలాగే మహిళలకు ఏడాదికి మూడూ సిలెండర్లు ఉచితంగా అలాగే అమ్మకు వందనము పేరుతో ఏడాదికి రూ 15000అందిస్తామని అలాగే అర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యము కల్పిస్తామని నిరుద్యోగులకు భృతి కింద రూ 3000అంద చేస్తామని కరెంటు చార్జిలు పెంచమని చెప్పారు. అలాగే రైతులకు ఏడాదికి రూ 20000 తమ ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమమలో గడ్డంనాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిడుతూరులో మట్టి కలశాల ర్యాలీ



**మిడుతూరు, ఆగస్టు18, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన మిడుతూరులో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆజాదికా అమృత సరోవర్‌లో భాగంగా నా దేశం నా మట్టిలో భాగంగా శుక్రవారం ఏపీఓ జయంతి ఆధ్వర్యంలో మట్టి కలశాల ఊరేగింపు కార్యక్రమం జరిగింది. ముందుగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన మట్టి కలశాలు మండలకేంద్రానికి చేరుకొని వాటిని ఊరేగింపు ద్వారా మండల అభివృద్ధి కార్యాలయానికి తరలించారు. ముఖ్యంగా దేశం కోసం అసులువు బాసిన వీర జవానుల చిహ్నంగా శిలాఫలకాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కలశాలను దేశ రాజధాని ఢిల్లీకి తరలిస్తారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డఈ ఫకృద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ కొట్టం మధుగోపాల్, ఎఫ్ఏలు, టీఏలు, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# పుట్లూరు హానుమంతు
# కుటుంబసభ్యులకు ఆర్థికసహాయం



**వెల్దుర్తి, ఆగస్టు18, ప్రభాతవార్త :** క్రిష్ణగిరి మండలం పుట్లూరు హానుమంతు వెల్దుర్తి లో ఫోటోగ్రాఫర్‌గా ఉంటూ ఫోటోషూట్‌కై వెళ్లి గత సంవత్సరంలో రోడ్డు ప్రమాదానికై మృతిచెందాడు. ఆ కుటుంబానికి నాడు ధైర్యం చెప్పిన వెల్దుర్తి మండల పోటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్ అసోసియేషన్ నాయకులు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తలచారు. ఈ కార్యక్రమంలో భాగంగానే శుక్రవారం హను మంతు కుటుంబసభ్యులను వెల్దుర్తికి పిలిపించుకొని తమ వంతుగా రూ.62 వేల రుపాయలు ఆర్థికసహాయం అందజేశారు. భవిష్యత్‌లో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు తెలపాలని వారు ఆ కుటుంబాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు భగవాన్, మంజు, జిలాని, మౌలాలి, నారాయణరెడ్డి, మధు, రఘురాం, చందు, రాజశేఖర్, మద్దిలేటి, కర్నూలు రాము, చిన్నటేకూరు కళ్యాణ్, దేవప్ప, నాగార్జున, ఎర్రగుడి రవి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి



**నంద్యాల విద్య, ఆగస్టు 18, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల ఉదాసీనంగా వ్యవహరించడం తగదని ఉపాధ్యాయులు కూడా సమాజంలో భాగమేనని ప్రభుత్వాలను కూడా మార్చే శక్తి ఉపాధ్యాయులకు ఉంటుందని సమస్యలను పరిష్కరింకపోతే ఉద్యమమే శరణ్యంగా భావిస్తామని ఏపీటీఎఫ్ నంద్యాల అధ్యక్షలు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కేవీ.శివయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం ఏపీటీఎఫ్ కార్యాలయంలో మున్సిపల్ పట్టణశాఖ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా విశ్వనాధరెడ్డి హాజరై ఎన్నికల జరిగే విధానాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం లేదని డిప్యూటేషన్ల పేరుతో ఉపాధ్యాయులను సుదూర ప్రాంతాలకు తరలించడం తగదన్నారు. ఈసందర్భంగా మున్సిపల్ పట్టణ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఓబులేసు, ప్రధాన కార్యదర్శి జానీ బాషా, ఉపాధ్యక్షులుగా జమాల్‌వలి, బాలాజీ నాయక్, రిజ్వానా కౌశర్, కార్యదర్శులు సరోజమ్మ, ఫయాజ్‌వలి, దర్వేష్ ఖాద్రి, శ్రీనివాసులు, శంకర్ నాయక్, జిల్లా కౌన్సిలర్లుగా గాలయ్య, దస్తగిరి బాషా, వసంతకుమారి, మహ్మద్ అలీ, ఎస్.ఎండీ.షరీఫ్, ఎన్.ఎండీ.నౌమాన్ బాషా, రాములమ్మ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు పోరాటం చేస్తామని వారు తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాలలో ఉచిత మొబైల్ ఎక్స్‌రే
# క్యాంపులు ప్రారంభం - డాక్టర్ గోపాల్



**ఆత్మకూరు ఆగష్టు18, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో ముందుంటామని బైర్లూటి ప్రాథమిక వైద్యాధికారి గోపాల్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత మొబైల్ ఎక్స్ రే క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి దాతలుగా సేవాభారతి, శ్రీ అశ్విని హాస్పటల్ కర్నూలు వారి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామీణ ప్రాంతాలు చెంచు గిరిజనులను ఆరోగ్య జాగ్రత్తలను దృష్టిలో ఉంచుకోని సేవభారతి జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి, కో ఆర్డినేటర్ ఎల్లయ్యలు ఒక్కొక్కటి రూ.300లు విలువ చేసే ఎక్స్ రే ఉచితంగా అందజేయడం జరిగిందన్నారు. 49 ఎక్స్‌రేలు చేసిన్నట్లు వెల్లడించారు. గ్రామాలలో సర్వే నిర్వహించి క్షయవ్యాది లక్షణాలు ఉన్న వారికి గల నమునాల సేకరణ, ఎక్స్‌రేలు తియించామని టిబి సూపర్ వైజర్‌లు చెరకు రవికుమార్ మస్తాన్నయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త ఎద్యుకేటర్ ధనలక్ష్మి, సిహెచ్ఓ యశోద, రజిత, సూపర్‌వైజర్ సౌజన్యరాణి, ల్యాబ్‌టెక్నిషియన్ సోమేశ్వరి, తులసి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులోని మార్ట్‌కు రూ.1.25లక్షల
# జరిమానా విధించిన అధికారులు

**నంద్యాల టెక్కె, ఆగస్టు 18, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో నూతనంగా ఆత్మకూరు బస్టాండు సమీపంలో వెలిసిన ఓ మెగామార్ట్ గత రెండ్రోజులుగా అధికారులు తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్, జీఎస్టీ, మున్సిపల్, ఫైర్, లేబర్ అదికారులు తనిఖీలు చేపట్టారు. మెగామార్ట్‌లో జరుగుతున్న అవకతవకలను గుర్తించి జరిమానా విదించారు. ఆహార పదార్థాల నిల్వలో హైజెనిక్ పద్ధతులు పాటించడం లేదని బిల్డింగ్ అప్రూవల్, నో అబ్జక్షన్ ధృవపత్రాలను పరిశీలించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో మున్సిపల్, శానిటేషన్ అధికారులు రూ.లక్ష జరిమానా విధించారు. పలు రకాల వస్తువుల అమ్మకాల్లో జీఎస్టీ వ్యత్యాసాలను గుర్తించి నోటీసులు ఇచ్చారు. నిత్యావసర వస్తువుల ధరల విషయంలో అవకతవకలు గుర్తించిన అధికారులు రూ.25వేలు జరిమానా విధించారు.

# పోలింగ్‌స్టేషన్‌ను వదిలి వెళ్లరాదు-సిఐ యుగంధర్



**వెల్దుర్తి, ఆగస్టు18, ప్రభాతవార్త :** మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి, యల్.నగరం గ్రామాల్లో ఈనెల 19న వార్డు సభ్యుల ఎన్నికల విధులకు వెళ్తున్న పోలీస్‌సిబ్బందికి శుక్రవారం వెల్దుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సిఐ యుగంధర్ పలు సూచనలు చేశారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లను వరుస సంఖ్యలో నిలపాలి, పోలింగ్‌స్టేషన్‌లోనికి పంపేటప్పుడు తప్పకుండా వారిని తనిఖీ చేయాలన్నారు. ఓటర్ స్లిప్పులు తప్ప ఇతర వస్తువులను అనుమతించరాదన్నారు. మీకు ఎవరిపైన అనుమానం వచ్చిన ఎస్సైకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ ఉత్తర్వులు లేకుండా పోలింగ్‌స్టేషన్ లోనికి ప్రవేశించరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి, ఏఎస్సై శివరామిరెడ్డి, ఎస్.బి.హెడ్‌కానిస్టేబుల్ ఖాజాహుస్సేన్, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**-గ్రామంలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది-ఎస్సై పి.చంద్రశేఖర్‌రెడ్డి :** మండలంలోని యల్.నగరం గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని శుక్రవారం వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై అక్కడి ప్రజలకు, వ్యాపారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల సందర్భంగా గ్రామంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. 19న ఉదయం నుంచి సాయంకాలం 7గంటల వరకు దుకాణాలు తెరవరాదన్నారు. ఎవరి ఇళ్లలో వారే ఉండాలన్నారు. 200 మీటరు ్ల దాటి లోపలికి ఓటు హక్కు వినియోగించు వారు రావచ్చని ఇతరులు రాకూడదన్నారు. పిఓ అనుమతి ఉంటే రావచ్చాన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ
# మహాసభలను జయప్రదం చేయండి



**ఆదోనిలీగల్, ఆగస్టు18, ప్రభాతవార్త ;** ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాని కోరుతూ శుక్రవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.శ్రీరాములుగౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర, షాబీర్‌బాషలు మాట్లాడారు. జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. అందులో భాగంగానే ఉన్నత విద్యకు శాపంగా మారిన జీవో 77ను రద్దు చేయాలని, జీవో వల్ల పీజీ చదివే విద్యార్థులు ప్రయివేట్ కళాశాలల్లో చదివితే ఫీజులను ప్రభుత్వం ఇవ్వదని, కేవలం యూనివర్సిటీలో చదివే విద్యార్థులకు మాత్రమే ఫీజులన్పురరభుత్వం చెల్లిస్తుందని, ఇది విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. అదేవిధంగా జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాల్సిన పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం దూరం చేసి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతిదీవెన నిధులను పూర్తిగా చెల్లించకుండా రకరకాల కొర్రీలు పెట్టి విద్యార్థులకు అరకొరగా చెల్లింపులు చేస్తున్నారన్నారు. చివరకు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉచితంగా అందించాల్సిన వైద్య విద్యను పూర్తిగా ప్రయివేట్ పరం చేసి రిజర్వేషన్‌లకు తూట్లు పొడుస్తున్నారన్నారు. దీంతో పేద విద్యార్థులు వైద్య విద్యనభ్యసించే వారు తీవ్రంగా నష్టపోతారని, వంద శాతం ఉచితంగా వైద్యవిద్యలో సీట్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రెండో ముంబాయిగా పేరు గాంచిన ఆదోనిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మరియు ప్రభుత్వ మోడల్ స్కూల్‌ను నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాలు, నూతన కోర్సులు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించాలని స్థానిక ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు. వీటన్నింటిపై చర్చించేందుకు జిల్లా నిర్మాణ మహాసభలను ఆగస్టు 25వ తేదీన కర్నూలు నగరంలోని ఎస్టీయూ భవన్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కరపత్రాలను విడుదల చేసిన వారిలో ఏఐఎస్ఎఫ నాయకులు వీరేష్, గోవర్ధన్, వీరేంద్ర, మహేష్, సోము, ఆకాష్, శివ, బసవరాజు, కిషోర్, అనిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించండి



**ఆత్మకూరు ఆగష్టు18, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో భవన కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో స్థానిక ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ప్రత్యేకించి మాట్లాడాలంటూ ఎపి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఇస్మాయిల్, సురేంద్ర, సిఐటియు నాయకులు రామ్‌నాయక్, రణదీర్‌లు శుక్రవారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎంఎల్ఏకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం నిలిపివేస్తూ ఇచ్చిన 1214 మెమొ రద్దు చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించాలని తెలిపారు. కార్మికులకు పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లను వెంటనే చెల్లించే విదంగా చొరవ తీసుకోవాలన్నారు. 1966 అసంఘటిత కార్మికుల సంక్షేమ చట్టం ద్వారా కార్మికులకు అందుతున్న చట్టభద్ద పథకాలను నిలిపివేసి జగన్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల కష్టారిజతంను సంక్షేమ బోర్డు నిధులు సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా రూ.2450 కోట్లు తమ అవసరాలకు దారి మళ్లించి కార్మికుల చేతిలో కాలికంచం పెట్టారని తెలిపారు. భవన కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చరి ్చంచి న్యాయం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో భవన కార్మికులు ముస్తాప, మహ్మద్, నూర్‌అహ్మద్, గణపతి, చిన్నవలి, అరిప్, సుబాన్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రైతాంగాన్ని ఆదుకుంటాం...
## వర్షాభావ పరిస్థితులతో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి
## - జిల్లా వ్యవసాయ మండలి సలహా సమావేశం



ఫోటో నం.18 ఎన్‌డిఎల్ 07: సమావేశంలో వ్యవసాయ మండలి చైర్మన్, జాయింట్ కలెక్టర్

**నంద్యాల, ఆగస్టు 18, ప్రభాతవార్త:** తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో జిల్లా రైతాంగాన్ని ఆదుకునేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా వ్యవసాయ మండలి చైర్మెన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ తాటిమాకుల రాహుల్‌కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం వైఎస్ఆర్ సెంటినరీ హాలులో జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు వేసిన పంటలు కాపాడుకుంటూ సాగు చేయని పొలాల్లో ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు రైతులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఆరుతడిపంటలు వేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వరికి బదులు మొక్కజొన్న, చిరుధాన్య పంటలు, జొన్న పంటలు వేసుకోవాలని రైతులు వేసిన పంటలకు ఈకేవైసీ సెప్టెంబరు 15లోగా పూర్తి చేయాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. పగిద్యాల, పాణ్యం, గడివేముల మండలాల్లో ఇప్పటి వరకు ఈ-క్రాప్ చేపట్టకపోవడానికి కారణాలేంటని అధికారులను ప్రశ్నించారు. జిల్లాకు కేటాయించిన 21వేల సీసీఆర్సీ కార్డుల పంపిణీ లక్ష్యాన్ని అధిగమించేలా వ్యవసాయాధికారులు కృషి చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు, ఉద్యానశాఖ అధికారి నాగరాజు, మార్కెటింగ్ మార్క్‌ఫెడ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి
# పాలాభిషేకం చేసిన స్వర్ణకారులు



**ఆదోని, ఆగస్టు 18, ప్రభాతవార్త :** స్వర్ణకారులకు పిఎం విశ్వకర్మ స్కీం కింద లోన్‌ల మంజూరుకు కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో శుక్రవారం పట్టణంలోని భీమాస్ సర్కిల్ నందు విశ్వకర్మ సమాజం సభ్యులు ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టారమేష్, బిజెపి ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి నాగరాజుగౌడ్‌లు మాట్లాడుతూ ఆగస్టు 16న ప్రధాని మోడీ సారథ్యంలోని కేంద్రప్రభుత్వం పార్లమెంట్‌లో పిఎం విశ్వకర్మ పథకం పేరుతో దేశంలోని 18రకాల సంప్రదాయ కులవృత్తులు చేసే వారిని ప్రోత్సహించడం కొరకు ఆర్థికంగా అండగా నిలబడడం కొరకు రూ.13వేల కోట్ల ను మొదటి విడత కింద లోన్‌లు జారీ చేయడానికి కేటాయించడం జరిగింద న్నారు. ఈ పథకంలో కనీసం రూ.1లక్ష నుండి రూ.2లక్షల వరకు సాంప్రదాయ వృత్తులు చేసే వారికి బ్యాంకుల ద్వారా లోన్‌లు ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ పథకం సెప్టెంబరు 17న విశ్వకర్మ జయంతి నుండి ప్రారం భమవుతుం దన్నారు. ఈ పథకం కింద కుమ్మరి, వడ్రంగి, చర్మ కార్మికులు, చెప్పులు కుట్టేవారు, పడవలు తయారు చేసే వారు, బట్టలుతికే వారు, బొమ్మలు తయారు చేసే వారు ఇతరిత్ర కులవృత్తుల వారు లబ్ది పొందుతారన్నారు. దేశంలో గతంలో ఏ ప్రభు త్వం చేయలేని విధంగా సాంప్రదాయ కులవృత్తుల వారిని ఆదుకోవడం కోసం మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు మహ దేవ్, బి జెవైఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసాచారి, విశ్వకర్మ సంఘం నాయకులు రమేష్ ఆ చారి, వీరేశాచారి, బిజెపి నాయకులు ముఖేష్, బాలాజీ, రాజేష్ తదితరులున్నారు.

## పెళ్లికానుకలు అందజేసిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, ఆగస్టు18, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ఆరుగురు నవవధువులకు శుక్రవారం బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పెళ్లికానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన వివాహం చేసుకోబోయే నూతన వధువులకు ఉచితంగా పెళ్లికానుక అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే బనగానపల్లె మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన దాసరి అలివేలు, వెంకటేశ్వర్లు దంపతుల కుమార్తెకు, ఉండ్రాల శేషమ్మ, శేఖర్‌ల కుమార్తెకు, పలుకూరుకు చెందిన సున్నం సుబ్బన్న, లక్ష్మిదేవిల కుమార్తెకు, పెద్దరాజుపాలెంకు చెందిన కొండు గుర్రమ్మ, చిన్న భూషన్న కుమార్తెకు, రామకృష్ణాపురంకు చెందిన చల్లా వెంకటేశ్వర్లు, చల్లా కృష్ణవేణిల కుమార్తెకు, అవుకు మండలం మంగంపేటకు చెందిన కొంగని జయలక్ష్మి, శ్రీనివాసులయాదవ్ కుమార్తెలకు పెళ్లికానుకలను అందజేయడం జరిగింది. నవవధువులందరికి పెళ్లి శుభాకాంక్షలు తెలియజేసి ఆ భగవంతుని చల్లని దీవెనలతో జీవితాంతం పిల్లా, పాపలతో, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని బీసీ రాజారెడ్డి కోరుకున్నారు. అదే విధంగా 2022 నుంచి ఈ పెళ్లికానుక పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఇప్పటి వరకు 452 మందికి పెళ్లికానుకలను అందజేయడం జరిగిందన్నారు. అలాగే ఈ కానుకలు పెళ్లి కుమార్తెలకు చీర, పెళ్లి కుమారుడికి షర్ట్, పాయింట్ కులాలకు, మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు చెందిన ప్రజలకు ఈ పెళ్లికానుకలు అందజేస్తున్నట్లు బీసీ రాజారెడ్డి తెలిపారు. వధువు తరుపున పెళ్లికార్డు తీసుకునివచ్చి తనను సంప్రదిస్తే వారికి పెళ్లికానుకను అందజేస్తామన్నారు. నియోజకవర్గంలోని బనగానపల్లె, కోవెలకుంట్ల, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల మండలాల్లోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ రాజారెడ్డి కోరారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**ఆదోనిటౌన్, ఆగస్టు18, ప్రభావార్త ;** అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ హరికృష్ణ శుక్రవారం విలేకరులకు తెలిపారు. పట్టణంలోని డంప్‌యార్డు వద్ద ఆదోని పట్టణానికి చెందిన బోయ సూర్య, బోయ నీలకంఠ, దుబ్బ నరసింహులు ఒక మోటార్ సైకిల్‌పై 18 కర్ణాటక మద్యం బాక్సులు రవాణా చేస్తుండగా గుర్తించి, ఇద్దరిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. నరసింహులు అనే వ్యక్తి పారిపోయాడన్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి విచారణ నిమిత్తం ప్రాపర్టీని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అక్రమ కర్ణాటక మద్యంపై ఉంకక్కుపాదం మోపుతామన్నారు. ఎప్పటికప్పుడు నిఘా వేసి పట్టుకుని, నిందితులను జైలుకు తరలిస్తున్నామని చెప్పారు. ఎంతటివారినైనా వదిలే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు మధుసూదన్‌రెడ్డి, శివ, పీసీలు శ్రీనివాసులు ఉన్నారు.

## నీట్‌లో ప్రతిభ చాటిన పి.స్వప్న



**నందికొట్కూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థిని పి.స్వప్న 2023 నీట్ ఫలితాల్లో 543 మార్కులు సాధించి మెడికల్ సీట్ సాధించింధి. పారుమంచాల గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న పి.శేఖర్, పి.విజయకుమారి తమ కుమార్తెను చదివించారు. పట్టుదలతో చదివి మెడిసన్ సీట్ సాధించిన స్వప్నను పట్టణ సిఐ విజయబాస్కర్ అభినంధించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేషనల్ లోకా అదాలత్ సద్వినియోగం చేసుకోండి



**నందికొట్కూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త:** పట్టణంలో సెప్టంబర్ 9న జరిగబోయే నేషనల్ లోకా అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకొని కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కారించుకోవచ్చునని సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని, జూనియర్ సివిల్ జడ్జి ఎం.పవన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కోర్టు ఆవరణంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు బ్యాంక్ అధికారులు ఋణాల సెటిల్మెంట్, పోలీసులు కుటుంబ కలహాలు, భరణం, భూతగాదాలు, క్రిమినల్ కేసులు, అలాగే రెవన్యూ వారు, మున్సిపాల్టి వారు తమ పరిధిలోని కేసులను లోకా అదాలత్ ఎలాంటి ఖర్చు లేకుండా రాజీమార్గం ద్వారా పరిష్కారించుకొని ప్రశాంతంగా ఉండేలా సంభంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి రాజీల ద్వారా కేసులను త్వరిత గతిన పూర్తి చేసుకునేలా చూడాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు18, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామి అమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.



## వార్డు సభ్యుల ఎన్నికలకు పోలింగ్

**పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా బందోబస్తు**

**పోటాపోటిగా ప్రచారం చేసిన నాయకులు**



**ప్యాపిలి ఆగస్టు18(ప్రభాతవార్త):** మండల కేంద్రమైన ప్యాపిలి మేజర్ పంచాయితీ పరిధిలోని రెండవ వార్డు సభ్యుని ఎన్నిక కోసం శనివారం ఉదయం పోలింగ్‌ను నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. రెండవ వార్డు నుండి టిడిపి, వైకాపా మద్దతుతో పోటి చేస్తున్న అభ్యర్థులు పోటాపోటిగా ప్రచారాన్ని నిర్వహించారు. అభ్యర్థులకు మద్దతుగా వైకాపా, టిడిపి మండల నాయకులు హోరాహోరిగా ప్రచారం చేశారు. రెండవ వార్డులో 600 ఓట్లు ఉన్నాయి. అదే విధంగా అలేబాద్ తాండలో ఏడవవార్డుకు జరుగుతున్న ఎన్నికల పోలింగ్‌ను శనివారం ఉదయం నుండి నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఏడవ వార్డు పరిధిలో 70 ఓట్లు ఉన్నాయని వివరించారు. వైకాపా టిడిపి మద్దతుతో పోటి చేస్తున్న అభ్యర్థులు గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారాన్ని కోనసాగించారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. వార్డు సభ్యుల ఎన్నికలను కూడ రాజకీయ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎన్నికలు రసవత్తరంగా మారాయి. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు సిఐ శ్రీరాములు తెలిపారు.

## మార్లబండ ఆంజినేయస్వామి గుడి జీర్ణోద్ధారణ..

**:- భక్తి శ్రద్ధలతో గోపుర శిఖర కలశం ప్రతిష్టాపన..**

**:-యాగ హోమాలలో పాల్గొన్న ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి..**



**సజ్జలగుడ్డం(కోసిగి), ఆగస్టు 18, ప్రభాతవార్త :** పొలాల మధ్య వెలసిన మార్లబండ ఆంజినేయస్వామి గుడికి సంబందించి ఆలయ జీర్ణోద్ధారణ నిమిత్తం గత మూడు రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు జరిగాయి.. ఇందులో భాగంగా శుక్రవారం నిర్వహించి గోపుర శిఖర కలశం ప్రతిష్టాపనకు, యాగ హోమాలకు మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.. మండల పరిధిలోని సజ్జలగుడ్డం గ్రామానికి సంబందించిన పొలాలల్లో వెలసిన మార్లబండ ఆంజినేయస్వామిని భక్తులు ఎంతో శ్రద్ధతో కొలుస్తారు.. కాగా గుడి పాతపడిపోవడంతో దేవాలయాన్ని జీర్ణోద్ధారణ చేయాలని సంకల్పంతో రూ.15 లక్షల వ్యయంతో గుడికి మరమ్మత్తులు చేపట్టారు.. అంతేకాక దేవాలయ శిఖరాన కలశాన్ని ప్రతిష్టింప చేసారు.. ముఖ్యంగా హోమ గుండం ఏర్పాటు చేసి గత రెండు రోజుల పాటు హోమాలు నిర్వహించారు.. కాగా ఈ పూజలకు హాజరైన ఎంఎల్ఏ బాలనాగిరెడ్డికి పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.. ముందుగా మేళతాళాలతో ఎంఎల్ఏను ఆహ్వానించి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా హోమ గుండం చుట్టూ ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ప్రదక్షిణాలు చేసారు.. గర్భగుడిలో వెలసిన మార్లబండ ఆంజినేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం సజ్జలగుడ్డం ఆడపడుచులకు చీర, సారెలు పెట్టి అక్షింతలతో దీవించారు.. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్‌విండో అధ్యక్షులు నాడిగేని నరసింహులు, బెట్టన్నగౌడ్, మాణిక్యరాజు, దళవాయి మంగమ్మ, యువనాయకులు జగదీష్‌స్వామి, దొడ్డి నరసన్న, కాల్వ లక్ష్మన్న, చూడి బసిరెడ్డి, కాంట్రాక్టు నాగరాజు, గ్రామ నాయకులు కురువ మల్లయ్య, వెంకటేశ్, జాంబవంత, తదితరులు పాల్గొన్నారు..



## కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలి



**కర్నూలుకలెక్టరేట్, ఆగస్టు18, ప్రభాతవార్త:** కౌలు రైతులకు రుణాలు ఇప్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మిని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని వ్యవసాయ మరియు అనుబంధశాఖల అధికారులతో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని కౌలు రైతులకు రుణాలు ఇప్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో నిర్మాణంలో ఉన్న రైతుభరోసా కేంద్రాలను త్వరిగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు జె.సుధాకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులకు రుణాలు ఇప్పించాలని, జిల్లాలో సీడ్ ప్రాసెసింగ్ బాగా జరిగేలా వ్యవసాయశాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వెళ్లినప్పుడు మత్స్యకారులు వ్యాపార నిమిత్తం ద్విచక్రవాహనాలు కావాలని, చేపల వలలు కావాలని, చేపల బుట్టలు కావాలని కోరారని కోడుమూరు ప్రాంతంలోని మత్స్యకారులకు ఈ అవకాశాన్ని కల్పించాలని మత్స్యశాఖ జేడీ శ్యామలకు సూచించార. ఈ సందర్భంగా జేడీ శ్యామల మాట్లాడుతూ గతంలోనే మత్స్యకారులకు ఈ సదుపాయాలు ఇచ్చామని మళ్లీ ప్రభుత్వంతో సంప్రదించి వారికి అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి పి.ఎల్.వరలక్ష్మి మాట్లాడుతూ వర్షాధార అభివృద్ధి పథకం కింద జిల్లాకు 26 మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరయ్యాయని యూనిట్‌కు 50శాతం సబ్సిడీ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మన జిల్లాలో ఈ క్రాఫ్ బుకింగ్ సెప్టెంబర్ 30వ తేది నాటికి పూర్తిచేసి రైతుభరోసా కేంద్రాల్లో రైతుల జాబితాను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. కౌలు రైతు కార్డులను జిల్లాలో నిర్దేశిత లక్ష్యం కంటే ఎకు ్కవగా మంజూరు చేయడం జరిగిందని 5 నియోజకవర్గాలల్లో వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ ల్యాబ్స్ ద్వారా భూసార పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఏబీఎంఐపీ ఈడీ ఉమాదేవి, మత్స్యశాఖ అధికారి శ్యామల, ఎస్సీ కార్పొరేషన్, మార్కెటింగ్, ఉద్యాన, మార్క్‌ఫెడ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి



**నంద్యాల విద్య, ఆగష్టు 18, ప్రభాతవార్త:** ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఉద్యోగుల గ్రీవెన్స్ డేను నిర్వహిస్తుందని నిబంధనల మేరకు పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తాటిమాకుల రాహుల్‌కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహించి సిబ్బంది నుండి అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు జీఓ నంబరు 1233 మేరకు నెలలో ప్రతినెల 3వ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్‌డే నిర్వహిస్తుందన్నారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యలను నిబంధనల మేరకు పరిశీలించాలన్నారు. గ్రీవెన్స్‌డేలో స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలను పూర్తి సమాచారంతో వచ్చే సమావేశానికి రావాలని జేసీ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల నుండి జిల్లాలో 19మంది ఉద్యోగులు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించుకున్నారు. స్త్రీశిశు సంక్షేమ శాఖలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న పల్లె ధరణమ్మ కేవలం 8నెలలు మాత్రమే పదవీ విరమణ ఉందని నను ్న కడప జిల్లా దువ్వూరు మండలం చాపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టుకు బదిలీ చేశారని బదిలీని నిలుపుదల చేయాలని కోరారు. సచివాలయ హెల్త్, వార్డు సెక్రటరీలు, ఏఎన్ఎం, కార్యదర్శులను గ్రేడ్-3కి బదులుగా గ్రేడ్-2గా పరిగణించాలని ఏఎన్ఎంలకు యూనిఫాం, అలవెన్స్‌లు ఇవ్వాలని కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారు.

## అవ్వ జీవిత కాల కోరిక నెరవేర్చిన నారా లోకేష్

**- హజ్ యాత్రకు రూ.1.50లక్షల ఆర్థిక సాయం**



**బండి ఆత్మకూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలోని బండి ఆత్మకూరు మండలంలో యువగళం పాదయాత్ర కొనసాగుతున్న సమయంలో పాదయాత్ర పార్నపల్లెకు చేరుకోగా దారి పక్కన షేక్ హుసేన్‌బీ అనే వృద్ధురాలు సైకిల్ పంక్చర్ షాపు నడుపుతూ కనిపించింది. అవ్వతో మాట్లాడిన నారా లోకేష్ ఆశ్చర్యపొందాడు. భర్త షేక్ అబ్దుల్ హకీం వయస్సులో సైకిల్‌పంక్చర్ షాపు నడుపుతూ తనను పోషించేవాడని ఏడాది క్రితం కిడ్నీ సమస్యతో భర్త చనిపోయాడని గతంలో నేను నేర్చుకున్న సైకిల్ పంక్చర్ ఇప్పుడు తనకు ఉపాధిగా మారిందని వివరించింది. రోజంతా పనిచేస్తే పూట గడవడం కష్టంగా ఉందని కాని తన జీవితకాల కోరిక హజ్ యాత్రకు వెళ్లాలని నారా లోకేష్‌కు తెలిపింది. హజ్ యాత్రకు వెళ్లాలంటే లక్షరూపాయలు ఖర్చు అవుతుందని తినీ తినక తాను రూ.10వేలు దాచకున్న ఆ డబ్బుతో హజ్‌యాత్రకు వెళ్లలేలని, పేదింటి మహిళకు పంచిపెట్టాలని నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లింది. అవ్వ చెప్పిన మాటలు విన్న లోకేష్ చలించిపోయి నీ మనవడు నీ జీవితకాల కోరిక హజ్‌యాత్రకు పంపిస్తానని హామీ ఇచ్చాడు. అన్నట్లుగానే శుక్రవారం షేక్ హుసేన్‌బీకి శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ సమక్షంలో రూ.1.50లక్షలు అందజేసి తన కల నేరవేర్చిన నారా లోకేష్. నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి లోకేష్ కోసం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేయిస్తానని హుసేన్‌బీ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మైనార్టీలకు అండగా టీడీపీ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. గతంలో ముస్లింలు హజ్ యాత్రకు వెళ్లాలంటే ముంబైకి వెళ్లాల్సి వచ్చేదని దీంతో హైదరాబాద్ హజ్ హౌస్ నిర్మించి వారి కష్టాలను తొలగించామని తెలిపారు. ఇమాములు, మౌజన్లకు గౌరవ వేతనం ఇచ్చామని మైనార్టీల సంక్షేమం కోసం దుకాన్ మకాన్, దుల్హన్ పథకం, రంజాన్ తోఫా, విదేశీ విద్య, ముస్లింల కోసం ప్రత్యేకంగా వైద్య, ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదే అని బుడ్డా అనా ్నరు. సంక్రాంతి కానుక కూడా ముస్లింలకు వర్తింపజేశామని అన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చామని తెలిపారు. జగన్ ప్రభుత్వం హామీలకు మాత్రమే పరిమి తమైందని ఎక్కడ రంజాన్ తోఫా, దుల్హన్ పథకం, దుకాన్..మకాన్ ఎక్కడా అని జగన్ ప్రభుత ్వంపై మండిపడ్డారు. చేతగాని ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని వివర్శించారు. ఈకార్యక్రమంలో మనోహర్, వెంగళ్‌రెడ్డి పేట శ్రీనివాసులు, జాకీర్ ఖాన్, మురళీధర్‌రెడ్డి, అన్వర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వాల కంటే వైసిపి ప్రభుత్వం రైతులకు ఎక్కువ సహాయం చేసింది

**- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్**



**కర్నూలు రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** గత ప్రభుత్వాల కంటే వైసిపి ప్రభుత్వం రైతులకు ఎక్కువ సహాయం చేసిందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పసుపుల ప్రాథమిక పరస్పర సహకార సంఘం షాపింగ్ కాంప్లెక్స్‌ను వెంకాయపల్లె గ్రామంలో ఎమ్మెల్యే సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెడిసిసి చైర్‌పర్సన్ ఎస్‌వి విజయమనోహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే దేశంలో ఆర్థిక పరిస్థితి అభివృద్ధి చెందుతుందన్నారు. అత్యధిక జనాభా ప్రధాన వృత్తి అయినటువంటి వ్యవసాయం మన దేశంలో ఉందన్నారు. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని రైతులు పంటలు పండించి ఆర్థికంగా ఎదగాలన్నారు. సిఎం జగన్ రైతుల కష్టాలను ఓదార్పుయాత్రలో స్వయంగా చూసి వారికి సహాయం చేయడానికి రైతుభరోసా, పంటనష్ట పరిహారం, పంటల ఇన్సూరెన్స్, పంటలు గ్రామంలోనే కొనేవిధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. రైతుల కోసం సిఎం జగన్ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సిఈఓ రామాంజనేయులు, డిసిఓ ఎన్ రామాంజనేయులు, ఏపిసిఓబి డిడిఎం సుబ్బారెడ్డి, ఏపి సిఓబి ఏజిఎం నభిహాసుల్తాన, ఏజిఎం త్రినాథ్‌రెడ్డి, పసుపల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ప్రెసిడెంట్ శేషారెడ్డి, పసుపల సొసైటీ సిఈఓ మురళీచౌదరి, ఇతర బ్రాంచ్ మేనేజర్లు, రైతులు పాల్గొన్నారు.

## ముచ్చుమర్రి లిఫ్టుఇరిగేషన్ పేరు మార్చాలి -మాజీ ఎమ్మెల్యే లబ్బి



**నందికొట్కూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకానికి పేరు మార్చి నియోజకవర్గానికి విశేష సేవలు అంధించిన మాజీ మంత్రి స్వర్గీయ బైరెడ్డి శేషశయనారెడ్డి పేరు పెట్టాలని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం బ్రాహ్మకొట్కూరు సహాకార సొసైటి చైర్మన్ మద్దూరు సతీష్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయిన డా.బైరెడ్డి మల్లికార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామికి నాయకులు, కార్యకర్తలు ఘన స్వావగతం పలుకుతు భారీ ర్యాలీ నిర్వహించి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా.వై.యస్.ఆర్.విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ సతీష్‌రెడ్డి, డైరెక్టర్లు వెంకటనారాయణ, గంగాధర్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సంధర్భంగా లబ్బి మాట్లాడుతు తన హాయాంలో బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి సిసిరోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేశానని కొంత మంది ఏమి చేయలేదని అసత్యాలు చెబుతున్నారన్నారు. కీ.శే.మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి స్వర్గీయ బైరెడ్డి శేషశయనారెడ్డి నియోజకవర్గానికి ఎన్నో సేవలు చేశారన్నారు. అనంతరం డా.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతు సతీష్‌రెడ్డి సహాకార సొసైటి చైర్మన్‌గా తనపై ఉన్న భాధ్యతలను గుర్తించి ప్రజలకు, రైతులకు మంచి సేవలు అంధించాలన్నారు, ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, జడ్పీటిసి కళ్ళిమున్నిషా, సర్పంచ్, ఎం.పి.టి.సి. స్తానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈజనరాసుని బాదుడులతో విసిగి పోయాము

**- అన్నా బిసి అన్నా ఓట్లు ఎప్పుడన్నా -బిసికి మహిళల ప్రశ్న?**



**కలుగొట్ల(కోవెలకుంట్ల)అగస్టు 18, ప్రభాతవార్త :** బిసిన్నా ఓట్లు ఎపుడు వస్తాయాన్న ఈ జగ,,న్ పాలనతో విసిగి ఎత్తామని భవిషత్తు గ్యారెంటీ పోగ్రాంకు వెల్లిన బిసికి కలుగొట్ల మహిళలు ప్రశ్నల వర్షము కురిపించారు. శుక్రవారము సాయంత్రము మాజీ యంయల్ఏ బిసి జనార్ధనరెడ్డి కోవెలకుంట్ల మండలంలోని కలుగొట్ల గ్రామంలో భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమము చేపట్టారు. అయన గ్రామంలోకి చేరుకోగనే అక్కడ మండల పార్టి ఉపాధ్యక్షులు గడ్డంనాగార్జునరెడ్డి నేతృత్వంలో బారీ స్వాగము పలికారు. బారీ గజమాలతోపాటు అయనపై పూల వర్షము కురిపించారు. అనంతరము నాగార్జునరెడ్డి వెంటరాగా బిసి ఇంటింటికి వెల్లి భవిషత్తు గ్యారెంటి గురించి వివరిస్తుండగా కొందరకు మహిళు అయన వద్దకే చేరి అన్నా బిసి అన్నా ఓట్లు ఎపుడు వస్తాయన్నా ఈజగనాసుడి పాలనతో విసుగు ఎత్తిమని చెప్పారు. ముఖ్యంగా విద్యుత బిల్లు చూస్తే మా మతి పోతున్నది. అలాగే అమ్మవడి అంటు ముందుగా 15000లని చెప్పారు. దానికి 14000వేలకు కుదించారు. అనంతర 13000వేలకు ఈ ఏడాది కొంతమందికి రూ 6000, 9000మాత్రమే పడిందని చెప్పారు. అమ్మవడి ఇస్తు కరెంటు చారి ్జల రూపముతో తిరిగి దోచుకుంటున్నాడని అరోపించారు. మీరు ఎపుడు వచ్చి ఓటు వేయమని అడిగిన మహిళల సత్తా ఏమిటో చూపిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో సర్పంచు వెంకటరమణ, వెంకటసుబ్బయ్య, రవి, పెనుగొండ రాజశేఖరు, మురళి, తదితరులు ఉన్నారు.

## పేద ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు



**పెద్దకడబూరు, ఆగస్టు 18, ప్రభాతవార్త:** గత నాలుగేళ్ళ వైసిపి ప్రభుత్వం హయాంలో పేద ప్రజలకు వేగంగా ఎంతో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు. ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండల పరిధిలోని చిన్న తుంబళం గ్రామంలో నిర్వహించిన గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. యువనేతకు స్థానిక వైసిపి నాయకులు భారీ గజమాలతో స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సమస్యలపై ప్రజలతో చర్చించారు. టిడిపి హయాంలో ఎసంక్షేమ పథకాలు ప్రలజకు అందాలంటే నాయకుల ఇళ్ళచుట్టూ తిరిగేవాళ్ళని, నేడు జగన్ హయంలో రాజకీయ నేతలకు తెలియకుండానే నేరుగా ప్రజల ఇంటికి ఎసంక్షేమ పథకాలు వెళలున్నాయని అన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న వైసిపి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని ప్రదీప్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ పురుషోత్తంరెడ్డి, మండల కన్వీనర్ రాంమోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గజేంద్రరెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు మనేగర్ రవీంద్ర, చిన్న వీరేష్, హనుమంతురెడ్డి, కడబూరి ఎల్లప్ప, ఇసా ్క తదితరులు పాల్గొన్నారు.